
www.andhrajyothy.com
viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16
విజయనగరం
శుక్రవారం 4 ఆగస్టు 2017

నిధులు భద్రం
అందని వేతనం

- ఉపాధి కూలీలకు ఆధార్ చిక్కులు
- సీడింగ్ కాక అందని వేతనాలు
- బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్న రూ.10.72 కోట్లు
- 36వేల మంది కూలీలకు అందని డబ్బులు

(సాలూరు)

బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ కాక ఉపాధి వేతనదారులు అవస్థలు పడుతున్నారు. రోజువారీగా లభించే కూలియే వారికి జీవనాధారం. వారానికోసారైనా అందితే చాలు అనుకుంటుండగా నెలలు ముగుస్తున్నా కూలి డబ్బులు చేతికివ్వడం లేదు. బ్యాంకుకు వెళ్తే అకౌంట్ సీడింగ్ కాలేదని చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పైగా మన జిల్లా - మిగతా 14లో





నాణ్యత లేకుంటే
నిధుల రికవరీ

- అక్టోబరు 2 నాటికి 1.25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి
- కలెక్టర్ వివేక్ యాదవ్

16లో



16లో

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- యువతకు ఎయిర్‌ఫోర్స్‌లో ఉచిత శిక్షణ


వాహన యోగం

మారుమూల ప్రాంత ప్రజల రవాణా వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ఆలోచన చేసింది. ఇద్దరు వ్యక్తులకు వాహన కొనుగోలుకు వడ్డీలేని రుణం అందించేందుకు నిర్ణయించింది. ఇందుకు జిల్లాలోని వేపాడ మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. ఈ మండల పరిధిలోని రెండు గ్రామాల నుంచి స్వయం సహాయక సంఘాల్లో పనిచేస్తున్న ఇద్దరికి రెండు వాహనాలను రవాణా కోసం అందించనున్నారు. అజివిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన (ఏజీ ఈవై) పథకం కింద అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున లబ్ధిదారులకు వాహనాలను అందించాలనేది ప్రణాళిక.

- మారుమూల గ్రామాలకు సదుపాయం
- వాహన కొనుగోలుకు వడ్డీ లేని రుణం
- స్వయంశక్తి సభ్యులకు అవకాశం
- ప్రయోగాత్మకంగా వేపాడ మండలం ఎంపిక

(శృంగవరపుకోట)

ఏజీఈవై పథకం కింద వాహన కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు అందించనున్నాయి. ప్రభుత్వం నుంచి నిధుల రాక అలస్యమైతే స్వయం సహాయక సంస్థలో వున్న నిల్వ నుంచి ఈ నిధులు తీసుకుని ఎంపికి చేసిన లబ్ధిదారులకు వాహనాలను కొనుగోలు చేసుకునే విలు కల్పించారు. ప్రభుత్వం నుంచి - మిగతా 14లో







మార్కెట్‌కు పోటెత్తిన జనం

కిటకిటలాడిన విజయనగరం మార్కెట్

పూజా ద్రవ్యాల కొనుగోలుకు మహిళల బారులు

శ్రావణ శుక్రవారానికి ఒక రోజు ముందే విజయనగరం మార్కెట్‌లో ఆ కళ తొణికిసలాడింది. పూజా ద్రవ్యాలు, పండ్ల కొనుగోలుకు మహిళలు బారులుతీరారు. పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో మార్కెట్ కిటకిటలాడింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

మధ్య పేజీల్లో



బొబ్బిలి నటరాజు.. సోమరాజు

- 16వ ఏట నుంచే నాటిక, నాటక ప్రదర్శనలు
- 60 ఏళ్ల వయసులోనూ కళా సేవ
- నటనలో పలువురికి శిక్షణ

కళ

(బొబ్బిలి)

కళ ఆయన ప్రాణం.. రంగస్థలంపై తాను పోషించిన పాత్రలో ఒదిగిపోవడమే ఆయనకు తెలిసిన విద్య. తన 16వ ఏటనే నటనలో శిక్షణ పొందారు. ఆయన నటించిన ప్రతి పాత్రకు న్యాయం చేయాలన్నది ఆయన తపన. అందులో సహజత్వాన్ని పండించి ప్రేక్షకులను రంజింపచేయాలన్నది ఆయన కోరిక. కళామతల్లి సేవకు తన జీవితాన్నే త్యాగం చేసిన సిసలైన కళాకారుడు. కళకు తన జీవితాన్నే త్యాగం చేసి బ్రహ్మచారిగా జీవిస్తూ కొత్త తరానికి నటనలో మెలకువలు నేర్పుతున్న ఓ పరిపూర్ణ నటుడతడు. ఆయనే బొబ్బిలి పట్టణంలోని గౌడువీధిలో నివాసం ఉంటున్న సోమరాజు.

సోమరాజుకు ప్రస్తుతం 60 ఏళ్లు. పోతుల వీరస్వామి, చిన్నమ్మలు దంపతులకు ఆయన మూడో సంతానం. తన 16వ ఏట నుంచే రంగస్థల నటనపై మక్కువ పెంచుకున్నారు. మొదటిసారిగా కులంలేని పిల్ల నాటికలో విద్యార్థి రఘు పాత్ర పోషించారు. అనంతరం పాండవ ఉద్యోగ విజయాలు పౌరాణిక నాటకంలో శ్రీకృష్టుడు, అర్జునుడు పాత్రలు ధరించారు. పల్లెపడుచు నాటికలో గంగులు, బొబ్బిలి యుద్ధం నాటకంలో దాసి వెంకటలక్ష్మి పాత్రతోపాటు చిలక కొట్టుడు చిట్టయ్య నాటికలో పుల్లయ్య, చారిత్రాత్మిక నాటకంలో తిమ్మరుసు పాత్ర వేసి ప్రేక్షకుల మన్నలను పొందారు. మురారి నాటకంలో నటించి ఒక దీపంలో సాంబయ్య పాత్రతో రంగస్థల కళాభిమానుల మనసులను దోచుకున్నారు. సుమారు ఐదు వేలకు పైబడి ప్రదర్శనలు ఇచ్చిన ఆయన చిలక కొట్టుడు చిట్టయ్య నాటకం ఒక్కటే 1500 సార్లు ప్రదర్శించి అభిమానులను ఉర్రూతలూగించారు. సుమారు 50 నాటికలకు దర్శకత్వం వహించారు.



శ్రీకృష్ణుడి పాత్రలో సోమరాజు

ప్రస్తుతం విశాఖ జిల్లా గాజువాకలో 25 సంవత్సరాలు కళారంగ అభివృద్ధికి కృషి చేశారు. ఆ ప్రాంతంలో ఆయనకు ఐదు వేలకు పైబడి శిష్యులున్నారు. తన స్వగ్రామమైన బొబ్బిలి చేరుకొని రంగస్థల కళలపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇస్తున్నారు. ప్రధానంగా చిన్నపిల్లలకు రంగస్థల కళారంగంపై శిక్షణ ఇస్తూ వివిధ పాత్రలను వారితో చేయిస్తూ వృద్ధాప్యంలో కూడా ఆయన కళామతల్లి సేవలో తరిస్తున్నారు. ఆయన తన నటనా ప్రయాణంలో ఎందరో ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. నాటి ప్రముఖ సినీనటి జమున సమక్షంలో ఎన్నో నాటికలు ప్రదర్శించారు. ఆమె నుంచి అభినందనలు అందుకున్నారు. 25 ఏళ్ల క్రితం బొబ్బిలి శ్రీ కళాసమితి ఏర్పాటు చేసి బొబ్బిలి రాజుల సహకారంతో అనేక మంది రంగస్థల కళాకారులకు సన్మానాలు చేశారు. చేస్తున్నారు. ప్రముఖ కళాకారులకు ప్రతి ఏడాది మకర కుండలాలు, గండపెండేరాలు అందజేసి సన్మానిస్తున్నారు. పద్య, పౌరాణిక పోటీలు నిర్వహించి కనుమరుగౌతున్న కళలకు తట్టిలేపి రంగస్థల కళామతల్లికి తన జీవితాన్ని అంకితం చేసి ఆ తల్లి సేవలోనే జీవితాన్ని గడుపుతున్నారు.



బొబ్బిలి పెదరాజ గోపాలకృష్ణ రంగారావు బహుదూర్ నుంచి మెమెంటో అందుకుంటూ..

సృజనాత్మకత సహితంగా..

- దివ్యాంగులకు ప్రత్యేక విద్య
- విభాగాల వారీగా బోధన

నిత్య బాలలు వారు. వయసు పెరుగు తున్నా.. బుద్ధిలో ఏమాత్రం మార్పు ఉండదు. జన్యు లోపమో మరే శాపమో గాని శరీరంలోని కొన్ని అవయవాలు సక్రమంగా పనిచేయక పోవడంతో, సమాజంలోని మిగిలిన వారితో పరుగులు తీయలేకపోతున్నారు. వినికిడి, దృష్టి లోపం, మెదడు సక్రమంగా పనిచేయకపోవడం వంటి సమస్యలతో అనునిత్యం వారు బాధపడుతున్నారు. వారికి వారుగా ఏ తప్పు చేయక పోయినా.. విధి నాటకానికి బలై, ఫలితాల్ని చవిచూస్తున్నారు. ఇటువంటి వారు జీవితంలో డీలా పడకూడదని, ఇకపై ఏ పనికీ తాము తీసిపోమనే భావన వారిలో కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో సహిత విద్యకు రూప కల్పన చేసింది. అవి ఏమిటో చూద్దాం..

(చీపురుపల్లి రూరల్)

సృజ నాత్మకత ప్రధాన లక్ష్యంగా సహిత విద్య ద్వారా దివ్యాంగుల్లోని నైపుణ్యాన్ని పెంచడం, ఆలోచనా శక్తిని పెంపొందించడం, జ్ఞాపక శక్తిని కలిగించడం వంటి అంశాలపై ప్రత్యేక ఉపాధ్యాయులు దృష్టి సారించి దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు సహిత విద్యలో అధిక ప్రా ధాన్యం ఇస్తున్నారు. అందు కు అవసరమైన సామగ్రి భవిత కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. కన్‌స్ట్రక్షన్ బ్లాక్‌ల ద్వారా రకరకాల ఆకారాలు, గృహాలు తయారు చేయడం, చిన్న చిన్న వస్తువులను రూపొందించడం వంటివి ఇక్కడ నేర్పిస్తారు. వీటిని తయారు చేయడంలో ఆసక్తి చూపడం ద్వారా పిల్లల ఆలోచనా శక్తి పెరిగి నైపుణ్యాభివృద్ధి సాధించడం ఈ సహిత విద్య లక్ష్యం. పరిశీలనా శక్తి పెంచేందుకు సహిత విద్య కోసం భవిత కేంద్రాలకు వివిధ రకాల ప్లాస్టిక్ బీడ్స్ అందజేశారు. వీటిని అతి కించడం, వేరు చేయడం, రంగులు గుర్తిం చడం వంటి కృత్యాలు ఇక్కడ చేయిస్తారు.



సహిత విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులు



దివ్యాంగుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన బోధనోపకరణాలు

సులభంగా అర్థమయ్యేలా..

ఆంగ్లం, తెలుగులో చిన్న చిన్న పదాలు వచ్చేలా పజిల్స్ చేయించడం. అంకెలు, చిన్న పాటి లెక్కలు తెలిసే విధంగా కృత్యాలు చేయిస్తారు. కార్డుల ద్వారా బోధన, శరీర భాగాలను పోలిన ప్లాస్టిక్ బొమ్మలను చూపించి వారికి సులభంగా అర్థమయ్యేలా బోధిస్తారు.

విభాగాల వారీగా బోధన..

సహిత విద్యలో దివ్యాంగుల లోపాలను ఆధారం చేసుకొని అంశాలను బోధిస్తారు. ఇక్కడకొచ్చిన వారిని మూడు రకాలుగా విభజిస్తారు. దృష్టి లోపం, వినికిడి లోపం, మానసిక లోపం. వారి వారి లోపాలకు తగ్గట్టుగా విషయ బోధన చేస్తారు. దీంతో బాటు వారికి వైద్యపరంగా చికిత్స అందిస్తారు. సహిత విద్యను అందించేందుకు జిల్లా వ్యాప్తంగా మండలానికొకటి వంతున 34 భవిత కేంద్రాలు ప్రస్తుతం పని చేస్తు న్నాయి. సర్వ శిక్షా అభియాన్ నేతృత్వంలో ఈ కేంద్రాలు పనిచేస్తూ దివ్యాంగుల్లోని ఆత్మ విశ్వాసంతో బాటు వివిధ నైపుణ్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నారు.

అందరికీ గ్యాస్..

పొగ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యోచన

అందుబాటులో ఐదు కిలోల సిలిండర్లు

వినియోగదారులు సౌలభ్యానికి మార్కెట్లో విక్రయం

(కలెక్టరేట్)

గ్యాస్ కంపెనీలు వినియోగదారులు సౌలభ్యం కోసం ఐదు కిలోల సిలిండర్లను అందుబాటులోకి తెచ్చాయి. అందరికీ గ్యాస్ అందజేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన తరుణంలో ఆయిల్ కంపెనీలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. పొగరహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఇప్పటికీ జిల్లాలో సుమారు ఐదు లక్షల 26 వేల గ్యాస్ కనెక్షన్లు వినియోగంలో ఉన్నాయి. ఇవే కాకుండా ప్రస్తుతం వినియోగదారులకు అలవాటు చేసేందుకు కొత్తగా హెచ్‌పీసీ కంపెనీ అధ్వర్యంలో ఐదు కిలోల సిలిండర్లను విక్రయిస్తున్నారు. వీటిని గ్యాస్ ఏజెన్సీలు సూపర్ మార్కెట్‌లు, మెట్రో బజార్లు, పాన్‌షాపులు, పెట్రోలు బంకులు వద్ద అందుబాటులో ఉంచాయి. ఈ సిలిండరు కావల్సిన వారు రూ.900 డిపాజిట్, గ్యాస్‌కి రూ.247 చెల్లిస్తే ఐదు కిలోల సిలిండరు ఇస్తారు. మొదటి సారి మాత్రమే డిపాజిట్ చెల్లించాలి. తర్వాత నుంచి రూ. 247 చెల్లించి గ్యాస్ పొందవచ్చు. ఒక షాపు వద్ద 20 సిలిండర్ల వరకూ విక్రయించేందుకు ఇస్తారు. ఎటువంటి చిరునామాతో సంబంధం లేకుండా వినియోగదారులు వీటిని తీసుకోవచ్చు.



మార్కెట్‌లో ఉన్న ఐదు కిలోల సిలిండర్లు

ఎవరైనా తీసుకోవచ్చు

ఐదు కిలోల సిలిండర్లను ఎవరైనా తీసుకోవచ్చు. తొలిసారి రూ.1,147 చెల్లించి సిలిండరు తీసుకోవాలి. రెండో సారి నుంచి రూ.247 చెల్లించి గ్యాస్ పొందవచ్చు. దీనికి చిరునామా అవసరం లేదు. మార్కెట్లో సులువుగా లభ్యమవుతాయి. అలాగే సులభంగా తీసుకువెళ్లవచ్చు.

బి.శ్రీధర్
(కార్యదర్శి, గ్యాస్ ఏజెన్సీల సంఘం)

పొగ రహిత జిల్లాకు ప్రభుత్వ యోచన

అందరికీ గ్యాస్ సరఫరా చేయడం ప్రభ్వుల లక్ష్యం. పొగ రహిత జిల్లాగా మార్పు చేస్తున్నాం. అర్హులందరికీ గ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఐదు కిలోల సిలెండర్లను కంపెనీలు ప్రవేశపెట్టాయి. మిగిలిన రాష్ట్రాల్లో ఇటువంటి సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. చిన్న చిన్న అవసరాలకు ఇవి చక్కగా ఉపయోగపడతాయి.

సత్యనారాయణరాజు (ఇన్‌చార్జి డీఎస్‌వో)

వృద్ధురాలిని మోసగించిన అగంతకుడు

● రూ.15 వేలతో పరారీ ● విత్‌డ్రా పేరిట టోకరా


బ్యాంకు వద్ద వృద్ధురాలు

పార్వతీపురం టౌన్ : ఓ వృద్ధురాలి బ్యాంకు అకౌంట్ నుంచి డ్రా చేసిన నగదును అపరిచిత వ్యక్తి తీసుకొని ఉడాయించిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలు అందించించిన వివరాలివి... కొమరాడ మండలం గుణానపురానికి చెందిన అప్పమ్మ పట్టణంలోని రాజీవ్ మార్గ్‌లోని ఆంధ్రాబ్యాంకులో ఉన్న తన ఖాతా నుంచి రూ. 15 వేలు డ్రా చేసుకోవడానికి వచ్చింది. ఇంతలో ఓ అపరిచిత వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. నిరక్షరాస్యులైన అప్పమ్మ తన అకౌంట్‌లో సొ మ్ము విత్ డ్రా చేయమని ప్రాధేయపడింది. రెండు విత్‌డ్రా ఫారాలపై సంతకం చేయించాడు. డబ్బు విత్‌డ్రా చేసుకువస్తానని చెప్పి బ్యాంకులో కూర్చోమని వెళ్లిన అపరిచిత వ్యక్తి ఎప్పటికీ రాకపోవడంతో అనుమానం వచ్చి పట్టణ పోలీసులను ఆశ్రయించింది. పట్టణ ఎస్‌ఐ రాజేష్ ఫిర్యాదును స్వీకరించారు.

విద్యార్థినుల అదృశ్యం కేసు సుఖాంతం

● వియ్యంపేట గురుకులం నుంచి పరారైన నలుగురు విశాఖలో ప్రత్యక్షం ● గంటల వ్యవధిలో కేసు ఛేదించిన పోలీసులు ● ఆర్ట్స్ గ్రూపు ఇష్టంలేక వెళ్లినట్లు విద్యార్థినుల వెల్లడి


విద్యార్థినులతో మాట్లాడుతున్న మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి

వియ్యంపేట,(కొత్తవలస రూరల్): వియ్యంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినుల అదృశ్యమైన ఉదంతం ఎట్టకేలకు సుఖాంతమైంది. బుధవారం ఉదయం గురుకులంనుంచి పరారైన నలుగురు ఇంటర్ విద్యార్థినులు గురువారం సురక్షితంగా పాఠశాలకు చేరుకున్నారు. బొబ్బిలి, గరివిడి ప్రాంతానికి చెందిన కె.దమయంతి, ఆర్.హర్మిలదేవి, పి.లావణ్య, ఎస్.స్వాతి ఈ పాఠశాలలో 5వ తరగతి నుంచి పదో తరగతి పూర్తి చేశారు. తిరిగి ఇదే గురుకులంలో ఉన్న కళాశాలలో ఆర్ట్స్ గ్రూపులో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరారు. అయితే తమకిష్టమైన సైన్స్ గ్రూపులో కాదని ఆర్ట్స్‌లో చేరేదిలేదని తల్లిదండ్రులకు వారు పలుమార్లు తెలిపారు. అయితే పట్టించుకోకపోవడంతో ఈనలుగురూ బుధవారం పాఠశాల వెనుక ఉన్న గోడను దూకి పరారయ్యారు. తమవద్దనున్న రూ.100తో బయలుదేరి విశాఖ జిల్లా కె.కోటపాడు వరకూ ఆటోలో వెళ్లి,అక్కడనుంచి విశాఖలోని ఎన్‌ఏడీ కొత్తరోడ్డు వరకూ లారీలో ప్రయాణం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో విద్యార్థినులు వెల్లడించారు. తర్వాత విశాఖ ఆర్కే బీచ్ వద్ద సమీపాన త మతో ఇదే పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన స్నేహితురాలు నవనీత ఇంటికి వెళ్లామని, అనంతరం తమ ఇళ్లకు వెళ్లేందుకు ఆమె సహకారం కోరామని వివరించారు.

ఆలస్యంగా ఫిర్యాదు..

బుధవారం ఉదయం 9గంటల సమయంలో ఈ విద్యార్థినులు పరారైనట్లు గుర్తించిన పాఠశాల సిబ్బంది సాయంత్రం వరకూ వారి ఆచూకీ కోసం ప్రయత్నించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్ల వద్దకు చేరారా? అన్న విషయాలను ఆరా తీసినా ఫలితంలేకపోవడంతో చివరకు సాయంత్రం 7గంటల సమయంలో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ లలిత వెంటనే విశాఖ, విజయనగరంల్లోని తమఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అలర్టు చేయించారు. ఎస్‌ఐలు నీలకంఠం, ప్రశాంత్‌కుమార్,సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పాటై రైల్వే, బస్‌స్టేషన్లలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రాత్రి 12గంటలకు విద్యార్థినులు నలుగురు తమ స్నేహితురాలి ఇంటి వద్ద ఉన్న విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే విశాఖ వెళ్లి వారిని సురక్షితంగా పాఠశాలకు చేర్చారు.

మహిళా కమిషన్ సభ్యురాలు కౌన్సెలింగ్

విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొ య్యాన శ్రీవాణి వియ్యంపేటలోని పాఠశాలను సందర్శించారు. ఘటనపై విద్యార్థినులతో మాట్లాడారు. సరైన సమాధానం రాకపోవడంతో వారిని ఇంటికి టీసీ ఇచ్చి పంపాలంటూ ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్‌ని ఆదేశించారు. వీరిక్కడే ఉంటే మరికొంత మంది విద్యార్థినుల భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. వారి భవిష్యత్‌పై పూర్తి బాధ్యత మీరే వహించాలంటూ నచ్చజెప్పారు.

పరిస్థితి పునరావృతమైతే చర్యలు..

ఇదే పాఠశాల నుంచి గతంలో రెండు మార్లు విద్యార్థినులు గోడదూకి వెళ్లిపోయారు.. మరోమారు ఇదే పరిస్థితి ఎదురైతే సిబ్బందిపై కఠిన చర్యలుంటాయని శ్రీవాణి ఈ సందర్భంగా హెచ్చరించారు. నైట్‌వాచ్, రక్షణ, సంరక్షణ తదితర అంశాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. మహిళలపై పెరుగుతున్న అరాచకాలు, దాడులపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల కేర్‌టేకర్, హౌస్‌టీచర్‌లకు విద్యార్థినులను సొంత బిడ్డల్లా ఆప్యాయంగా చూస్తే ఇటువంటి పరిస్థితి ఎదురయ్యేది కాదన్నారు. పర్యవేక్షణలోపం సిబ్బందిలో కనిపిసుద్తంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులను సురక్షితంగా చేర్చిన సీఐ లలిత, ఎస్‌ఐలు నీలకంఠం, ప్రశాంత్‌కుమార్‌లు ఆమె అభినందించారు. పీఆర్వో ఆనందరావు తదితరులున్నారు.

బాలుడి అప్పగింత


తల్లిదండ్రులకు బాలుడిని అప్పగిస్తున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

దాసన్నపేట: వసతి గృహం నుంచి బుధవారం పరారైన బాలుడు గేదెల జయసింహను గురువారం వారి తల్లితండ్రులకు అప్పగించినట్లు చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ జి.కె. దుర్గా తెలిపారు. పలు పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి జయసింహ తల్లితండ్రులు తమ కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. తగిన ఆధారాలతో గురువారం వారు కార్యాలయానికి వచ్చారని తెలిపారు. తల్లితండ్రులను బాలుడు జయసింహను సీడబ్ల్యూసీ ఛైర్మన్‌కేసలి అప్పారావు ఎదుట ప్రవేశపట్టి వారి ఆదేశాల మేరకు తల్లితండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. చైల్డ్‌లైన్ ప్రతినిధులు రంజిత, జి.ఎస్.వి. కృష్ణవరలక్ష్మి, రమణమ్మ, కోటి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపడి మహిళమృతి


కృష్ణమ్మ మృతదేహం

దత్తిరాజేరు: మండలంలోని విజయరాంపురంలో గురువారం పిడుగు పడి గురువారం మధ్యాహ్నం చుక్క కృష్ణమ్మ (42) మృతి చెందింది. కృష్ణమ్మ తన పొలంలో ఉబాలు చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలికి భర్త కృష్ణ, కుమారులు రామకృష్ణ శ్రీను ఉన్నారు.

వ్రతాలకు సిద్ధమైన దేవాలయాలు

పార్వతీపురం టౌన్: శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలకు పట్టణంలోని దేవాలయాలను ఆయా ఆలయ కమిటీలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన రహదారిలోని పార్వతీదేవి, శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజలకు సిద్ధం చేశారు.



అందంగా అలంకరించిన పార్వతీదేవి ఆలయం

ప్రణాళిక విభాగంపై విజిలెన్స్

పట్టణంలో నిర్మాణాలకు అనుమతులపై మళ్లీ విచారణ

పార్వతీపురం టౌన్: పట్టణ ప్రణాళికా విభాగం అనుమతులు లేకుండా భవనాల నిర్మాణంపై మళ్లీ దర్యాప్తునకు రంగం సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఈ విభాగంలో కొంతమంది అధికారుల అండదండలతో అనధికార నిర్మాణాలు చేపట్టడంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్షేతస్థాయిలో దర్యాప్తు చేయనున్నట్టు భోగట్టా. ప్రణాళిక విభాగం అధికారులు పట్టణంలోని కొన్ని వార్డుల్లో అనధికార కట్టడాలకు అనుమతులు ఇచ్చారని మున్సిపల్ వైస్‌చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, మంచిపల్లి సత్యనారాయణ, కందుకూరి వాసుదేవరావు, రెడ్డి రవికుమార్, కోమటి వెంకటరావు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సురేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. దీనితో విజిలెన్స్ డీఈ విద్యాసాగర్, ఏఈ శామ్యూల్‌రాజు బుధవారం 13,18,21వ వార్డుల్లో భవనాల నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులను పరిశీలించారు.



పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు (ఫైల్‌ఫోటో)

అనుమతులపై ఆరా

పట్టణంలోని 30 వార్డుల్లోనూ నిర్మించిన భవనాల్లో ఎన్నిటికి అనుమతులు ఉన్నాయన్న దానిపై విజిలెన్స్ అధికారులు త్వరలో సమగ్ర దర్యాప్తు నిర్వహించనున్నారని సమాచారం. విజిలెన్స్ డీఈ విద్యాసాగర్ విలేఖరులతో మాట్లాడిన సమయంలో కూడా ఇప్పటితో అయిపోలేదు. ఇంకా పట్టణంలోని కట్టడాలను పరిశీలించి సమగ్రమైన సమాచారాన్ని సేకరించి ముందుకు వెళ్తామని చెప్పడం విశేషం. విజిలెన్స్ డీ ఈ మాటల ప్రకారం ప్రణాళిక విభాగంలో కొన్ని సంవత్సరాలగా నాటుకుపోయిన అవినీతిని లాగడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు తెలిసింది.

మరికొన్ని కట్టడాలపై ఫిర్యాదుకు రంగం

పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించడంతో మరికొన్ని అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రణాళిక విభాగం తీరుపై గుర్రుగా ఉన్న పాలకవర్గ సభ్యులు మరిన్ని అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.



పట్టణంలో భవన నిర్మాణదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న విజిలెన్స్ అధికారులు (ఫైల్ ఫోటో)

క్షేత్రస్థాయిలో భవనాల పరిశీలన

ప్రణాళిక విభాగం అధికారుల అనుమతి లేకుండా పట్టణంలోని ప్రధాన రహదారిలో గల బీజేఎన్ షాపింగ్ మాల్, హరిఓం వాణిజ్య సముదాయాలను నిర్మించినట్టు డీఈ విద్యాసాగర్ స్పష్టం చేయడం విశేషం. అలాగే పట్టణంలో అనుమతులు లేకుండా మరికొన్ని వాణిజ్య సముదాయాలు నిర్మించడంపై కూడా విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేయడానికి సిద్ధమవుతున్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

పార్వతీపురం టౌన్: మున్సిపల్ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సంఘ సమాఖ్య నాయకులు ఎస్.మురళీమోహన్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించకపోతే విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు జీపీ ఎఫ్ సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే ఉపాధ్యాయులు సర్వీసు రూల్స్‌లోని లోపాలను సవరించాలన్నారు. పదోన్నతులు, బదిలీలకు స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో కొంతమంది ఉపాధ్యాయులు అన్యాయానికి గురవుతున్నారన్నారు.



ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న మురళీమోహన్

ఐటీఐ రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని జ్యోతి ఐటీఐలో పిట్టర్, ఎలక్ట్రికల్ ట్రేడ్‌లకు మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో సెమిస్టర్ పరీక్షలు గురువారం ప్రారంభమయాయి. పరీక్షలను ఛీప్ సూపరింటెండెంట్ సీహెచ్ సునీల్ పర్యవేక్షించారు. సూపరింటెండెంట్‌లు ఎం.సావిత్రమ్మ, ప్రిన్సిపాల్ శివకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ సునీల్ మాట్లాడుతూ సెమిస్టర్ పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలక్ట్రికల్, పిట్టర్ ట్రేడ్ థీరీలకు సంబంధించి సెమిస్టర్ పరీక్షలు ఉంటాయన్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పరీక్షలను పరిశీలిస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ సునీల్

లోక శాంతికి చండీ యాగం

పార్వతీపురం టౌన్: లోక శాంతి కోసం శ్రీమహా గణపతి నిత్యాష్టోత్తర శత రుద్రాభిషేక సహిత సహస్ర చండీ యాగాన్ని సంకల్పించినట్టు పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసుశర్మ గురువారం విలేఖరులకు తెలిపారు. 11వ తేదీ ఉదయం 8.40 గంటలకు విఘ్నేశ్వర పూజతో చండీయాగం ప్రారంభమవుతుందన్నారు. ఆ రోజే పూజా పుణ్యాహ వచనం, దీక్షా యాగ సంకల్పం, కలశ స్థాపన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అంకురారోహణ ఉంటాయన్నారు. 12వ తేదీ నుంచి 31 తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక హోమాలు ఉంటాయన్నారు. 18వ తేదీ శ్రావణ శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక కుంకుమార్చన, దుర్గా సహస్రనామార్చనలు ఉంటాయన్నారు. ఈ మహోత్సవానికి యజ్ఞకర్త ఎం.రాజీవ్‌రెడ్డి, సహస్ర అవధాని, బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మను ఆహ్వానించినట్టు తెలిపారు.

డోర్ డెలివరీలో డబ్బులు డిమాండ్ చేస్తే చర్యలు

● గ్యాస్ ఏజెన్సీలకు ఆర్డీవో హెచ్చరిక

పార్వతీపురం: గ్యాస్ వినియోగదారుల నుంచి డోర్ డెలివరీ సమయంలో కొంతమంది సిబ్బంది డబ్బులకు డిమాండ్ చేస్తున్నట్టు దృష్టికి వచ్చిందని, దీనిపై కఠిన చర్యలు తప్పవని ఆర్డీబో బి.సుదర్శనదొర హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులను ఇబ్బంది పెట్టే విధంగా గ్యాస్ డెలివరీ సిబ్బంది వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై ఇటువంటి సంఘటనలు జరిగితే గ్యాస్ ఏజెన్సీ డీలర్లే బాధ్యత వహించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఎటువంటి రుసుము వినియోగదారుల నుంచి వసూళ్లు చేయరాదని, దీనిపై గ్యాస్ ఏజెన్సీ డీలర్లు కరపత్రాలను ముద్రించి డెలివరీ వాహనాలకు అతికించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు

తాళ్లబురిడి (పార్వతీపురం): రైతు సేవలో రెవెన్యూశాఖ ద్వారా అందుతున్న సమస్యలను పరిష్కరిస్తున్నట్టు ఆర్డీవో బి.సుదర్శనదొర చెప్పారు. తాళ్లబురిడిలో గురువారం తహసీల్దార్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆర్డీవో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బేత జయలక్ష్మి, ఎంపీటీసీ చింతల జగన్నాథం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిన్నారులను కంటికి రెప్పలా చూసుకోండి

● ఐసీడీఎస్ పీడీ రాబర్ట్స్

వెంకంపేట (పార్వతీపురం): అంగన్‌వాడీల్లో చిన్నారులను కంటి రెప్పలా చూసుకోవలసిన బాధ్యత సిబ్బందిదేనని ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్ అన్నారు. గురువారం వెంకంపేట అంగన్‌వాడీ కేంద్రంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పూర్తి స్థాయిలో సేవలందించే విధంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో విజయగౌరి, ఎంపీడీవో కె.కృష్ణారావు, సర్పంచ్ తీళ్ల సుభద్రమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న పీడీ రాబర్ట్స్

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన రాబర్ట్స్

గుమ్మలక్ష్మీపురం: భద్రగిరిలో అంగన్‌వాడీ సమావేశ భవనాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఈ రాబర్ట్స్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రగిరి ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి సొంత నిధులతో భవన నిర్మాణం చేపట్టడం గొప్ప విషయంగా కొనియాడారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట సర్పంచ్‌లు బొత్తాడ శంకరరావు, మండంగి రమణలు పంచాయతీ నిధులు నుంచి రూ. 5 వేలు విలువ గల వంట పాత్రలు ఇచ్చారు. అనంతరం పెంగవ అంగన్‌వాడీ కేంద్రాన్ని పీడీ పరిశీలించారు. అక్కడ గర్భిణిలకు సీమంతాలు చేయించారు. అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఆయన వెంట ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

ప్రధాన మార్కెట్‌కు శ్రావణ శోభ

ఆకాశాన్నంటిన పూజా సామగ్రి ధరలు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని ప్రధాన మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. గురువారం ఉదయం నుంచి పట్టణానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఉదయం 10 గంటల తరువాత కూరగాయలు, బట్టలు, బంగారం, నిత్యవసర సరుకుల దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, నాలుగు రహదారులు, పాతబస్టాండ్ కూడళ్లు జనాలతో నిండిపోయాయి. అడపాదడపా వర్షం కురుస్తున్నప్పటికీ ప్రజలు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా పూజకు కావల్సిన కొబ్బరికాయ, అరటి పళ్లు, ఆకు, చెక్కలు మాత్రం అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వచ్చింది.



కిక్కిరిసిన పట్టణ ప్రధాన రహదారి

అక్రమ లేఅవుట్లపై కొరడా: ఆర్డీవో

పార్వతీపురం: అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బి.సుదర్శనదొర వీఆర్‌వోలను ఆదేశించారు. గురువారం రాత్రి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకుని కన్వర్షన్ ఫీజును యుద్ధప్రాతిపదికపై చెల్లించాలని యజమానులకు సూచించారు. ఎక్కడైనా అక్రమ లేఅవుట్లు ఉంటే రెవెన్యూ యంత్రాంగం తక్షణ చర్యలను తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓటీసీ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వానికి ఫీజును చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రఫీ, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఫిదా
పద్మశ్రీ	నిన్నుకోరి
సౌందర్య	గౌతమ్‌నంద

వైటీసీ మేనేజర్లకు స్థానచలనం

పార్వతీపురం: ఐటీడీఏ పరిధిలో సాలూరు, పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం వైటీసీ కేంద్రాల మేనేజర్లను బదిలీ చేస్తూ ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ గురువారం ఆదేశాలను జారీ చేశారు. పార్వతీపురం వైటీసీలో ఇటీవల మేనేజర్ సుధాకర్ పనితీరును నిరశిస్తూ గిరిజన సంఘాలు, గిరిజన యువత ఆందోళన చేపట్టారు. దీంతో మూడు వైటీసీల ప్రక్షాళనపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. సాలూరు వైటీసీ మేనేజర్ సాగర్‌ను గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం వైటీసీ మేనేజర్ సుధాకర్‌ను సాలూరు, గుమ్మలక్ష్మీపురం వైటీసీ మేనేజర్ ప్రశాంత్‌ను పార్వతీపురం వైటీసీకి బదిలీ చేస్తూ గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు.

ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ ఆరోగ్య దినోత్సవం

పార్వతీపురం: ప్రపంచ ఆదివాసీ, ఆరోగ్య దినోత్సవాన్ని ఈ నెల 9వ తేదీన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసినట్టు సమాచారం. ఈ ఏడాది ఆదివాసీతో పాటు ఆరోగ్య దినోత్సవం కూడా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి.

రైతుల మన్ననలు పొందండి

● వ్యవసాయాధికారులకు ఐటీడీఏ పీవో హితవు



సమావేశంలో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ, హాజరైన సబ్‌ప్లాన్ మండలాల ఏవోలు

పార్వతీపురం: వ్యవసాయం, ఉద్యానవన శాఖల ద్వారా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ సూచించారు. గురువారం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో 2016-17 కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. డ్రిప్ ఇరిగేషన్‌పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రభాకరరావు, ఏపీఎంఐపీ డీడీ పాండు రంగారావు, అగ్రికల్చర్ డీడీలు నంద, లక్ష్మీనారాయణ, పీహెచ్‌వో వరప్రసాద్, పీఏవో శ్రీనివాసరావు, సబ్‌ప్లాన్ మండలాలకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు పరిశీలన

ఐటీడీఏ ద్వారా ఎన్‌ఎస్‌ఎఫ్‌ఐడీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను గురువారం ఏపీవో ప్రభాకరరావు పరిశీలించారు. స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తూ రుణాలు మంజూరు నిబంధనల ప్రకారం చేపడతామని ఏపీవో చెప్పారు. సబ్‌ప్లాన్ మండలాల పరిధిలో గల యువతీ యువకులు ఎన్‌ఎస్‌ఎఫ్ ఐడీసీ ద్వారా రుణాలు పొందేందుకు పెద్ద ఎత్తున దరఖాస్తులను అందించారు. ఇందులో కొన్ని రుణాలకు గ్యారెంటీ తప్పనిసరి ఉండటంతో కొంతమంది అభ్యర్థులు నిరుత్సాహానికి గురవ్వడం కనిపించింది. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం అయితే వీరిలో చాలా మందికి రుణాలు అందే పరిస్థితి లేదు.

వంట గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

పార్వతీపురం: పట్టణంలో వాణిజ్య సముదాయాల్లో వంట గ్యాస్‌ను వినియోగిస్తున్న దుకాణాలపై సీఎస్‌డీటీలు భాస్కరరావు, మురళీ బృందం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 10 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఏ ఒక్కరైనా వంట గ్యాస్‌ను వ్యాపార నిమిత్తం ఉపయోగిస్తే చర్యలు తప్పవని సీఎస్‌డీటీలు స్పష్టం చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పర్లాకిమిడి:స్థానిక డైట్ కళాశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రదీప్‌కుమార్‌జెన్నా,దేవరాజ్ మహరణలు బదిలీపై వెళ్లడంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముర్మ, ప్రశాంతినాయక్, సుకాంతిసురేష్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య అవసరం

పర్లాకిమిడి:ప్రస్తుత సమాజంలో ఆత్మరక్షణ విద్య అందరికీ అవసరమని డీఈవో సంజయ్‌సింగ్ తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణనిచ్చే కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సర్వశిక్ష అభియాన్ అధికారిపాడి ఆనంచరణ్‌పాడి, హెచ్‌ఎం రాజేష్‌స్వాయ్ పాల్గొన్నారు.

ఒడిశా

వరద జిల్లాలకు ఆర్థిక సాయం

తొలి విడతగా రూ.6.9 కోట్లు విడుదల

పర్లాకిమిడి:రాష్ట్రంలో ఇటీవల వరదముంపునకు గురైన కొరాపుట్, మల్కనగిరి, కలాహండి,రాయగడ, నవరంగపూర్ జిల్లాలకు ప్రభుత్వం తొలి విడత సాయంగా రూ.6.9 కోట్లు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ జిల్లాలో రూ.300 కోట్ల వరద నష్టం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచ నావేశారు. బ్యాంకు ఖాతాల ఆధారంగా బాధితులకు ఆర్థికసాయం అందించాలని సీఎం నవీన్ ఆదేశించారు. సాయం పొందిన బాధితుల వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని తెలిపారు. 4,495 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పాక్షికంగా నష్టపోయిన వారికి రూ.3,500, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 5,500, పశువుల శాలలకు రూ.2100 అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించంది.

గిరిజన సమితులకు నిధుల మంజూరు

పర్లాకిమిడి: గజపతి జిల్లాని ఐదు గిరిజన సమితులకుగాను ఒక్కో సమితికి రూ.కోటి50లక్షలు సీఎం నవీన్ మంజూరు చేశారు.దీంతో సీఎంను గురువారం జిల్లాలోని గిరిజనులు సంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో అభినందించారు. ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి రమేష్‌మజ్జి, ప్రదీప్‌పాణిగ్రాహి సమక్షంలో సీఎం నవీన్‌ను కలిశారు.కార్య క్రమంలో మోహన ఎమ్మెల్యే బాసంతిమల్లిక్, పర్లాకిమిడి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు,బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, పిన్నింటి కృష్ణ, జమేదారిపట్నాయక్, బబులాపట్నాయక్ పాల్గొన్నారు.



సీఎంతో మాట్లాడుతున్న గిరిజనులు

సేవకు అంకితం కావాలి

పర్లాకిమిడి:స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ప్రజాసేవకు అంకితం కావాలని జిల్లా అదనపు శిక్షణా అధికారి మనోరంజన్‌దొలాయ్ అన్నారు.స్థానిక మహేంద్రగిరి హైస్కూల్‌లో స్కౌట్ అండ్ గైడ్ ప్రదర్శన శుక్రవారం ముగిసింది. జిల్లా స్కౌట్ కమిషనర్ ప్రఫుల్‌కుమార్‌మహంతి, ఎస్.మణిమాల, సురేంద్రపాత్రో, సంజయ్‌పాత్రో పాల్గొన్నారు.

పొదుపుపై అవగాహన

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో జీవిత బీమా సిబ్బంది(ఎల్ ఐసీ), ఏజెంట్లు పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు.బీమా సంస్థ డైమండ్ జూబ్లీ పురస్కరిం చుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఎన్నాళ్లీ 'వేద'న?

- పరిశ్రమ వ్యర్థాలపై గ్రామస్థుల ఆగ్రహం
- పరిశీలించిన కాలుష్య నియంత్రణ శాఖ ఏఈ సూర్యకళ

పూసపాటిరేగ(నడిపల్లి): మండలంలోని నడిపల్లిలోగల వేద బయోఫ్యూయల్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాలను కాలుష్య నియంత్రణ అధికారులు గురువారం పరిశీలించారు. పరిశ్రమ నుంచి వ్యర్థాలతోపాటు దుర్వాసన వస్తోందంటూ స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు కాలుష్య నియంత్రణ శాఖ ఏఈ సూర్యకళ పరిశ్రమ పరిసరాలను పరిశీలించారు. పరిశ్రమ వ్యర్థాలు పక్కనే ఉన్న పొలాల్లో కలవటంతో స్థానిక నాయకుడు లంకలపల్లి శ్రీనివాసరావు, గ్రామస్థులు పరిశ్రమ యాజమాన్యంపై ఘర్షణకు దిగారు. స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు మాట్లాడుతూ ఈవిషయమై కాలుష్య నియంత్రణ మండలి ఈఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. వ్యర్థాలు భూమిలోకి ఇంకేవిధంగా ఏర్పాటు చేసిన ఇంకుడు గొయ్యిని అధికారిణి పరిశీలించారు. ఈమె పరిశ్రమకు చెందిన సిబ్బందితో చర్చిస్తూ గతంలో పరిశ్రమకు నోటీసులు అందజేసినప్పటికీ ఎందుకు సమస్యను పరిష్కరించలేదంటూ ప్రశ్నించారు. పరిశ్రమ కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారిణిని కోరారు. నివేదికలను పైఅధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.



ఎమ్మెల్యే పతివాడకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



అధికారిణికి పరిశ్రమ వ్యర్థాలను చూపిస్తున్న గ్రామస్థులు

ఎమ్మెల్యేను కలసిన వేద కార్మికులు..

పూసపాటిరేగ(చల్లవానితోట): మండలంలోగల వేద పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు స్థానిక ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడిని చల్లవానితోటలో ఆయన స్వగృహంలో గురువారం కలసి తమ గోడును విన్నవించుకున్నారు. పరిశ్రమ యాజమాన్యం తమకు కనీస వేతనం అందజేయటంలేదని తెలిపారు. దీనిపై యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నించినందుకు 12మంది ఉద్యోగులపై కేసులు బనాయించి, నోటీసులు అందజేశారన్నారు. ఈవిష యమై చర్చలకుగాను పరిశ్రమ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ఫోన్‌లో పిలువగా వచ్చేందుకు తిరస్కరించటంతో ఆయన ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. కార్మికులతోపాటు టీడీపీ మండల నాయకులు దంగా భూలోక, లంకలపల్లి శ్రీనివాశరావు, మహంతి శంకరరావు తదితరులు ఉన్నారు.

గుట్కాలు అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

బాడంగి: మండలంలో బొత్సవానివలస గ్రామానికి చెందిన అమరపు సత్యనారాయణ నుంచి రూ.700 విలువ గల ఖైనీలు గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ పీవీ రమణ తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేశామని చెప్పారు. అలాగే అధిక లోడుతో వెళ్తున్న ఆటోడ్రైవర్ చల్ల సత్యనారాయణపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఎరుకులపాకలో ముందస్తు చర్యలో భాగంగా మందుగుండు సామాన్లు తయారీదారులు 21 మందిపై బైండోవర్ కేసులు పెట్టినట్లు ఏఎస్ఐ వెంకటరమణ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఖైనీలు, గుట్కాలు అమ్మితే సమాచారం అందించాలన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

నెల్లిమర్ల: మండలంలోని చంద్రంపేట జంక్షన్ వద్ద గురువారం అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ హెచ్.ఉపేంద్రరావు మాట్లాడుతూ ఈ ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. వీటిని తహసీల్దార్‌కు అప్పగించనున్నట్లు చెప్పారు. మండలంలో అక్రమ ఇసుక తరలింపు నిరోధానికి ప్రత్యేక గస్తీ ఏర్పాటుచేస్తామని తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

సమస్యలు పరిష్కరించండి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయుల ధర్నా




విజయనగరం, సాలూరు మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

విజయనగరం టౌన్: మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఐక్యకార్యాచరణ సమితి (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో ప్రతినిధులు ఎ.సదాశివరావు, డి.ఈశ్వరరావు, కె.శేషగిరిరావుతో పాటు, ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ తక్షణమే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏకీకృత సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలన్నారు. పీఈటీ, పండితులకు పదోన్నతులు కల్పించాలని, మున్సిపల్ పాఠశాలల్లో తెలుగుమాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. అనంతరం ఫ్యాప్టో ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.

సాలూరులో..

డీఎస్సీలో మెరిట్ వచ్చినందుకు మున్సిపల్ టీచర్లపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందా అని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి ఉపాధ్యాయ సంఘాల నేతలు కె.విజయగౌరి, జేసీ రాజు, ముక్తేశ్వర పాణిగ్రాహి, మహంతి రాంబాబు మాట్లాడారు. కార్పొరేట్ విద్యా విధానం పేరుతో ప్రభుత్వం ప్రయోగాలు చేస్తోందన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యనందించాల్సి ఉండగా కొంతమందికి మాత్రమే ఫౌండేషన్ కోర్సుల పేరుతో ప్రత్యేక బోధన ఏర్పాటు చేయడంపై విమర్శించారు. తల్లిదండ్రులకు ఆంగ్లమాధ్యమంపై ఆసక్తి ఉందని పూర్తిగా తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం సరికాదన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రి ఏకపక్ష నిర్ణయాలతో మున్సిపల్ పాఠశాలల్లో విద్యా విధానం, బోధనాపద్ధతులు మార్చేస్తున్నారన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం తరగతులు కొనసాగిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారన్నారు. హైస్కూల్స్‌కు అవసరమైన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ విద్యాశాఖ అధికారులను నియమించాలన్నారు. పరస్పర, స్పౌజు ఆధారిత బదిలీలు చేపట్టాలన్నారు. జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.ఏకీకృత సర్వీసు రూల్స్ మున్సిపల్ టీచర్లకు వర్తింపజేయకపోవడం అన్యాయమన్నారు. సర్వీసు రూల్స్ ఇంకా అమలులోకి రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలను పాతపద్ధతి ద్వారా పదోన్నతులు కల్పించాలన్నారు. పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశమివ్వాలన్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకున్న సందర్భంలో 2000 తర్వాత డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కార్పొరేషన్, మున్సిపాల్టీలు అనే తేడా లేకుండా చూడాలన్నారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, కమిషనర్ ఎంఎం నాయుడుకు సమర్పించారు. ఈధర్నాలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు చదురుగుడిలో చండీయాగం

విజయనగరం (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పైడిమాంబ చదురుగుడిలో శుక్రవారం చండీయాగం నిర్వహించనున్నట్టు ఆలయ ఏసీ భానురాజా ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు, ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణ చేసిన అనంతరం పైడితల్లమ్మను పట్టువస్త్రాలతో అలంకరించనున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ ఆస్థాన వేద పండితులు ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించనున్నారు. ఈ చండీయాగం లోక కళ్యాణార్థం, ఇష్టకార్యసిద్ధికి, సకల దోషాలు తదితర విఘ్నాలు తొలగిపోవడం కోసం నిర్వహిస్తున్నారు.

7న ఆలయం మూసివేత

చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 7న సోమవారం మధ్యాహ్నం మూడు గంటల తరువాత ఆలయ ప్రధాన ద్వారాలు మూసివేయనున్నారు. ఆ రోజంతా అమ్మవారికి పూజలు నిలిపివేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆలయం సంప్రోక్షణ అనంతరం మంగళవారం ఉదయం నుంచి యధావిధిగా అమ్మవారికి పూజలు నిర్వహించనున్నారు.

పంచాయతీ కార్యదర్శి పోస్టుల పరీక్షకు ఏర్పాట్లు

కలెక్టరేట్: ఏపీపీఎస్‌సీ ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న పంచాయతీ కార్యదర్శి పోస్టుల పరీక్షకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్టు డీఆర్‌వో ఆర్‌ఎస్ రాజకుమార్ తెలిపారు. గురువారం ఆయన తన చాంబర్‌లో విలేఖరులతో మాట్లాడారు. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో ఉంటుందని, జిల్లాలోని ఆరు కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మొత్తం 3,150 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, ఆరుగురు అధికారులను నియమించామన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు ఏపీపీఎస్‌సీ అధికారులు కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

వేట నిషేధ కాలం పరిహారం విడుదల

● మత్స్యశాఖ డీడీ కనకరాజు



మత్స్యశాఖ డి.డి.తో చర్చిస్తున్న నాయకులు

పూసపాటిరేగ: వేట నిషేదిత సమయంలో మత్స్యకారులకు అందజేయవలసిన పరి హారాన్ని అందజేస్తున్నట్లు మత్స్యశాఖ డి.డి. కనకరాజు తెలిపారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మండలంలో చేపపిల్లలు మరిన్ని అవసరమని జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు కోరారు. ఇటీవల అనుకోకుండా సంభవించిన విపత్తుకుగాను పడవలు, వలలు పాడయ్యాయని దీనికి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయమై డీడీ స్పందిస్తూ మహిళల స్వయం సహాయక సంఘాలద్వారా చేపపిల్లలను పంపిణీ చేస్తామని తెలిపారు. విపత్తుకు సంబంధించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలి పారు. తొలివిడతగా చేపల వేట నిషేధ సమయంలో అందజేయాల్సిన భృతిని సు మారు 1200 మందికి రూ.49.80లక్షలను జిల్లాలో అందజేశామని, నేడు మిగిలిన 767 మందికి 30లక్షల రూపాయలను అందజేస్తు న్నట్లు ఆయన తెలిపారు. విపత్తువల్ల సుమా రు రూ.40లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు.

ఈవిషయమై జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ మత్స్యకారుల కొరకు జిల్లాపరిషత్ నిధులు ఉన్నాయని, నివేదికలు తయారుచేస్తే ఛైర్‌పర్సన్‌తో చర్చిస్తానని తెలిపారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న, ఇన్ చార్జి ఎంపీడీవో నారాయణ రావు ఉన్నారు.

సంపద తయారీ కేంద్రంపై శిక్షణ



సంపద తయారీ కేంద్రంలో శిక్షణనిస్తున్న అధికారులు

చీపురుపల్లి రూరల్ : జిల్లాలోని గజపతినగరం, కర్లాం, పెదభోగిల గ్రామాలకు చెందిన సామాజిక శిక్షకులకు గురువారం కర్లాంలో చెత్త సంపద తయారీ కేంద్రంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్లాంలో ఈ కేంద్రం సమర్ధవంతంగా పనిచేస్తున్న విషయం తెలి సిందే. ఈ మేరకు జిల్లాలోని మూడు ప్రాంతాలకు చెందిన సా మాజిక శిక్షకులు ఇక్కడ శిక్షణ తీసు కున్నారు. తూర్పు గోదావరి జిల్లా బూరుగుపూడికి చెందిన కొంతమంది రిసోర్సుపర్సన్లు వీరికి శిక్షణ అందించారు. సామర్లకోట ఏఎంసీ ఛైర్మన్, స్టేట్ రిసోర్సుపర్సన్ పాలకుర్తి శ్రీనుబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుప్రియ, పట్నాయక్, వర్మ, శేషుబాబు, శ్రీకాంత్, చంద్రకళ, సుమ పాల్గొన్నారు.

కదులుతున్న డొంక!

● మరుగుదొడ్ల నిర్మాణ అక్రమాల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ దృష్టి
● ఉద్యోగులు, గుత్తేదారులకు విచారణ ● ఈనెల 10కి వాయిదా

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

కొమరాడ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాల డొంక కదిలిం ది. దర్యాప్తులతో కాలాన్ని నెట్టికొస్తున్న ఉన్నతాధికారుల పరిస్థితిని గమనించిన న్యాయశాఖ.. మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలను క్షేత్ర పరిశీలన చేసింది. దీంతో సంబంధిత అక్రమాలకు పాల్పడ్డట్టు భావించిన వైడీవో నెట్‌వర్క్ ప్రతినిధులను, వీరికి నిధులు అందించిన ఉద్యోగులను గురువారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థకు పిలపించి, విచారించింది. వెంటనే మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించింది. దర్యాప్తు అధికారిగా నియమితులైన ఏపీడీ(ఐటీడీఏ వాటర్ షెడ్)ని కూడా పిలిపించింది. దీంతో కొమరాడ ఎంపీడీవో, వెలుగు ఏపీఎం, ఏపీవోలు, తొడుము తదితర గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టిన వైడీవో నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రతినిధులు న్యాయ సేవాధికార సంస్థ ముందు హాజరయ్యారు. తొడుము గ్రామంలో 136 మరుగుదొడ్లు మంజూరు కాగా, 33 పూర్తయినట్లు గుర్తించామని, మిగిలిన వాటిని నిర్మించాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీహరి ఆదేశించారు. రెండో విడతలో ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని భావించిన 10 గ్రామాల్లోనూ ఈనెల 10వ తేదీలోగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి, సంబంధిత నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 10కి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో వైడీవో నెట్‌వర్క్ కో-ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణ, కొమరాడ మం డలం సోషల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఉత్కృష్టమైనది

● వైద్య శాస్త్రంపై పట్టు సాధించాలి
● మిమ్స్ ఛైర్మన్ అల్లూరి మూర్తిరాజు



హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



మాట్లాడుతున్న మిమ్స్ ఛైర్మన్

నెల్లిమర్ల : వైద్యవృత్తి ఉత్కృష్టమైనదని మిమ్స్ వైద్య విజ్ఞాన సంస్థ ఛైర్మన్ అల్లూరి మూర్తిరాజు అన్నారు. గురువారం స్థానిక మిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో చేరిన నూతన విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి వైద్య విద్యార్థి వైద్యశాస్త్రంలోని అంశాలపై సమగ్రంగా పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వైద్య విద్య కోర్సులో చేరడం గొప్ప విషయమని అన్నారు. ప్రాణాలను కాపాడే అవకాశం కేవలం వైద్యులకు మాత్రమే ఉన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. విద్యాభ్యాసంలో క్రమశిక్షణతో వ్యవహరించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ మిమ్స్ వైద్య కళాశాలకు కీర్తిప్రతిష్టలు ఉన్నాయని, భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించేందుకు ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలన్నారు. ఉన్నత చదువులను లక్ష్యంగా చేసుకుని విద్యార్థులు కష్టపడాలని అన్నారు. నైతిక విలువలతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గురుభక్తి ఉన్నప్పుడే విద్యా ప్రమాణాలు సాధించగలరని హితవుపలికారు. ఎవరికి ఎలాంటి సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల సక్రమ విద్యాభ్యాసానికి తల్లిదండ్రులు కూడా తోడ్పాటునందించాలని కోరారు. కళాశాలను మరింత అభివృద్ధికి, మరిన్ని కోర్సులను అందజేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ డాక్టర్ టి.ఎ.వి నారాయణరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకుమార్, సూపరింటెండెంట్ రఘురామ్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీలలిత, సీనియర్ వైద్యుడు డాక్టర్ డీవీజీ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో వానలు కొత్త కాదు. వర్షంలో తడిసినా ఆనందమే. తడవలానుకునే వాళ్లు హాయిగా పాడుకుంటూ ఎంజాయ్ చేయొచ్చు. తడవొద్దనుకునేవాళ్లు మార్కెట్లో దొరికే మాన్సూన్ స్పెషల్ వస్తువులు తీసుకుని ఎంజాయ్ చేయొచ్చు. వర్షంలో తడవద్దనుకునే వారి కోసం మార్కెట్‌లో వివిధ రకాల గొడుగులు, రెయిన్‌కోట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త కొత్త మోడళ్లు తెస్తుండటంతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా చిన్నారుల కోసం అనేక వెరైటీలు అందుబాటులో ఉన్నాయి.

అందం... ఆకర్షణ

● వర్షాకాలంలో యువత మది దోచేస్తున్న గొడుగులు, రెయిన్ కోట్లు





(విజయనగరం)

వర్షాకాలం వచ్చిందంటే గొడుగులు, రెయిన్ కోట్లు ప్రత్యక్షం కావడం సాధారణం. వర్షాలు పడితే తడవకుండా ఉండేందుకు ప్రజలు గొడుగులు, రెయిన్ కోట్లు వినియోగిస్తారు. అప్పటి వరకు ఇళ్లల్లో భద్రంగా దాచి ఉంచిన గొడుగులు, రెయిన్ కోట్లన్నీ బయటకు తీసి వినియోగిస్తారు.

అందరికీ అందుబాటులో..

మూడు రకాల గొడుగులు, రెయిన్ కోట్లు ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్నాయి. చిన్న పిల్లలకు, యువతకు, వృద్ధులకు వేర్వేరుగా గొడుగులు రెయిన్‌కోట్లు తయారుచేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రధానంగా బాలబాలికలకు, మహిళలకు రంగురంగులతో అందంగా తయారు చేస్తున్నారు. మార్కెట్‌లోనూ గొడుగులు, రెయిన్‌కోట్ల విక్రయాలు ఊపందుకున్నాయి. సామాన్య, మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికి వివిధ నాణ్యతతో కూడిన గొడుగులు, రెయిన్ కోట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో గొడుగు రూ.50 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. రెయిన్ కోట్ ధర రూ. 100 నుంచి రూ.3000 వరకు పలుకుతోంది.

500 ఏళ్ల కిందటే...

500 ఏళ్ల కితమే గొడుగు రూపాంతరం చెందగా, 190 ఏళ్ల క్రితం రెయిన్‌కోట్ ఉపయోగించినట్టు చరిత్ర చెబుతోంది. 1530లో మడొన్నాడెల్ అంజెరెల్లా గొడుగును రూపొందించింది. అందుకే గొడుగును అంబ్రెల్లా అంటారు. 1678లో భారతదేశంలో అంబ్రెల్లాను ఈస్టిండియా కంపెనీ ప్రవేశపెట్టింది. 1880 నుంచి గొడుగుల వినియోగం మొదలైంది. 1928 ఫిబ్రవరి 10న ప్రపంచ అంబ్రెల్లా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మొట్టమొదటిసారి వియత్నాంలో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. రెయిన్ కోట్‌ను చార్లెస్ మోసినోటోబ్ 1824 లో టార్పాలిస్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేశారు. ఆ తర్వాత రెయిన్‌కోట్ అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చింది. ఈ రెయిన్‌కోట్‌ను రేన్‌స్టీకర్, జాకెట్, ప్యాంట్స్, సూట్స్ రూపంలోనూ తయారుచేస్తున్నారు.



గొడుగు, రెయిన్‌కోట్ల ఉపయోగాలు

గొడుగులు ఉష్ణ దేశాల్లో మండుటెండల్లో నీడనిచ్చి సూర్యకిణాల నుంచి రక్షిస్తాయి. మంచు, వర్షంలో తడిసిపోకుండా కాపాడతాయి. ఈ గొడుగు సూర్యకిరణాల వల్ల చర్మం నల్లంబడకుండా కాపాడుతుంది. పెళ్లిళ్లలో కూడా గొడుగుకు చాల ప్రాముఖ్యత ఉంది. పెండ్లి కొడుకును వేదిక మీదకి గొడుగుపట్టి తీసుకురావడం సంప్రదాయంగా వస్తోంది.



చిన్నారులకు అందం

వానోస్తే.. ఎవరి సంగతి ఎలా ఉన్నా.. చిన్నారులకు ఆనందమే. వీలైతే వానలో తడవొచ్చు. ఇంకా వీలైతే బడికూడా ఎగ్గొట్టొచ్చు. ఆలాంటి చిచ్చరపిడుగులను చినుకులకి దూరంగా ఉంచాలంటే రెయిన్ కోట్లు, షూలు, గొడుగులు ఉండాల్సిదే. తలపై పడిన చినుకులతో జలుబు, ఆవాంతరాలకు దూరంగా ఉంచి పిల్లలు చినుకుల్లోనూ చెంగుచెంగున ఎగరాలంటే వర్షాకాలం ఇవి కావాల్సిందే.

గొడుగుల్లోనూ టెక్నాలజీ

వర్షంలో తడవకుండా రక్షించే గొడుగులు ఇప్పుడు అనేక హంగులతో వస్తున్నాయి. తాజాగా సరికొత్త టెక్నాలజీని గొడుగుల్లో జొప్పించారు.

క్లాసిక్: చెక్క, మెటల్‌ఫ్రేమ్, పాలిస్టర్‌తో చేసిన సింగిల్ ఫోల్ట్ గొడుగులు ఇవి. మన ఇండ్లలో కనిసించే పాత కాలం నాటి గొడుగులు చాలా వరకూ ఇవే.

ఆటోమెటిక్: ఒక చెత్తో తెరిచేందుకు వీలుగా ఉండేవి వీటిలో రెండు మడతలు చేసి బ్యాగుల్లో సర్దుకొని తీసుకెళ్లేంత చిన్నవి కూడా ఉన్నాయి. రేటు పెరిగే కొద్దీ చిన్న పౌచ్, ప్లాస్టిక్ బాటిల్‌లో పట్టేవి కూడా లభిస్తున్నాయి.

పాకెట్: ఇవి తక్కువ బరువుతో పాకెట్‌లో పట్టేంత చిన్నగా ఉంటాయి. భారీ వర్షం నుంచి రక్షించలేవు.

బబుల్: నీటి బుడగను తలపిస్తాయి. తల, భూజాలు కవర్ అయ్యేలా ఉండే బబుల్ గొడుగులు ట్రాన్స్‌పరెంట్ ప్లాస్టిక్‌తో చేసినవే ఎక్కువ.

తుఫాన్: భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలను తట్టుకునేలా తయారుచేసినవి.చాలా దృఢంగా ఉంటాయి.

ఫ్యాషన్: ఫ్యాషన్ డిజైనర్లు రకరకాల మెటీరియల్స్, కొత్త డిజైన్స్‌తో గొడుగులు తయారు చేస్తున్నారు. ఎండ కోసం ప్రత్యేకమైన గొడగులు తయారువుతున్నాయి. ఎండతో పాటు అలతినీ లోహిత కిరణాల నుంచి తప్పించుకునేందుకు ఇవి ఉపకరిస్తాయి. బీచ్‌లో బాగా ఎండ ఉన్న సమయాల్లో వాడతారు.

గాడ్జెట్ గొడుగులు: లైట్, కత్తి, చేతి కర్ర తదితరాలతో పాటు ఆధునిక సాంకేతికత కూడా గొడుగుల్లో ఇమిడిపోతోంది. ఎంపీ-3, రేడియో, యూఎస్‌బీ, ఎల్ఈడీ, అలారం, బ్లూటూత్‌తో కూడి న చైనామేడ్ గొడుగులు అందుబాటులో ఉన్నాయి.





● నగదు ఉపసంహరణ ఇక సులువు
● ఆన్‌లైన్‌లోనే క్లెయిమ్‌కు అవకాశం కల్పించిన ఈపీఎఫ్
● ప్రైవేట్ ఉద్యోగులకు తప్పనున్న ఇక్కట్లు

ఈపీఎఫ్ కష్టాలు ఉఫ్!



(కొత్తవలస)

పీఎఫ్ అకౌంట్‌లో దాచుకున్న నగదు తీసుకోవడానికి గతంలో ప్రైవేటు ఉద్యోగులు ఇబ్బంది వారు. ఇకపై ఆ సమస్య లేకుండా తమ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును విత్‌డ్రా చేసుకోవడాన్ని ప్రభుత్వం సులభతరం చేసింది. ప్రైవేటు ఉద్యోగులు భవిష్యత్ అవసరాలకు సంబంధించిన పథకం భవిష్య నిధి(ఈపీఎఫ్)ను ఇకపై ఆన్‌లైన్‌లోనే విత్‌డ్రా/క్లెయిమ్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. గతంలో ఈ పీఎఫ్ నగదు క్లయిమ్ చేయాలంటే ఉద్యోగం చేసిన సంస్థ చుట్టూ, పీఎఫ్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ఆన్‌లైన్‌లోనే క్లయిమ్ చేసుకునేందుకు ఈపీఎఫ్‌వో మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఐదు రోజుల్లోనే నేరుగా క్లెయిమ్‌దారుని బ్యాంక్‌ఖాతాలోకి పీఎఫ్ సొమ్ము జమ అవుతుంది.

ఇలా చేసుకోవాలి

పీఎఫ్ ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం http//eptfindia.gov.in/riteen/ టైప్ చేస్తే ఈ పీఎఫ్ సంస్థ వెబ్‌సైట్ ముఖచిత్రం స్ర్కీన్‌పై సంబంధిత వివరాలతో ప్రత్యక్షమవుతుంది. ఇందులోని కుడిపక్కన ఆన్‌లైన్ క్లెయిమ్ అనే ఆప్షన్ ఉంటుంది. ఖాతాదారుడు దానిపైన క్లిక్ చేయాలి. యూఏఎన్ సాయంతో లాగిన్ అయ్యేందుకు ఆప్షన్ వస్తుంది.



యూఏఎన్ లాగిన్ ఇలా...

ఉద్యోగికి ఇది వరకే పీఎఫ్ ఖాతా కలిగి ఉంటే మీ యాజమాన్యం మీకు యూఏఎన్ నెంబరు సదుపాయం కల్పిస్తుంది. యూఏఎన్ లాగిన అయిన తర్వాత ఐదు ఆప్షన్లు కనిపిస్తాయి. మేనేజ్ అనే దానిలో మీరు కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయవచ్చు. అకౌంట్ అనే చోట పాస్ వర్డ్ మార్పు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ సర్వీసు అనేది పీఎఫ్ సొమ్ముకు సంబంధించిన ముఖ్యమైన ఆప్షన్.

ఆన్‌లైన్ విధానంలోనే...

ఆన్‌లైన్ విధానంలో ఆప్షన్ ఉండే క్లెయిమ్, ట్రాన్స్‌ఫర్, రిక్వెస్ట్, ట్రాక్ క్లెయిమ్, స్టేటస్ ద్వారా ఖాతాదారుడికి కావలసిన పని చేసుకోవచ్చు. క్లెయిమ్ ఆప్షన్ నొక్కితే ఖాతాదారుడు ఆధార్ సంఖ్య, కేవైసీ వివరాలతో పీఎఫ్ వెబ్ సైట్ అప్‌డేట్ అయింది లేనిది తెలుసుకోవచ్చు. కేవైసీ వివరాల వెరిఫికేషన్ పూర్తయితే ఖాతాదారుడు ఆన్‌లైన్ క్లెయిమ్ నేరుగా చేసుకోవచ్చు.

కేవైసీ అప్‌డేట్ ఇలా..

కేవైసీ వివరాలు సక్రమంగా లేకపోతే వాటిని ఖాతాదారుడు ఆన్‌లైన్‌లోనే అప్‌డేట్ చేసుకునే వీలుంది. కేవైసీ పూర్తి చేయకుండా పీఎఫ్‌ను ఆన్‌లైన్ ద్వారా క్లెయిమ్ చేసుకోవడం కుదరదు. హోం, వ్యూ తర్వాత మేనేజ్ అనే ఆప్షన్ ఉంటుంది. అక్కడ కాంట్రాక్టు డిటీయల్స్, కేవైసీ అని ఉంటుంది. అక్కడ కేవైసీ పై క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోండి.

వివరాలు ఇలా నింపాలి

ఖాతాదారుడు డాక్యుమెంట్ రకం, డాక్యుమెంట్ నెంబరు, ఖాతాదారు పేరు, వివరాలను పూర్తి చేయాలి. బ్యాంక్, ఆధార్, పాన్ వివరాలు ఇస్తే వెరిఫికేషన్ పూర్తవుతుంది. ఖాతాదారుడి ఆధార్‌లో ఉన్న పేరు, పుట్టిన తేది, వెబ్ సైట్‌లో ఉన్నవాటితో సరిపోలాలి. తర్వాత సేవ్ ఆప్షన్ నొక్కాలి. ఒక్కసారి కేవైసీ ప్రక్రియ పూర్తయితే మళ్లీ ఆన్‌లైన్ సర్వీసెస్‌లోకి వెళ్లి క్లెయిమ్ ఆప్షన్‌నొక్కాలి. దీన్ని పూర్తి చేసిన తరువాత ఐదు నుంచి 10 రోజులు లోగా బ్యాంక్ అకౌంట్‌లోకి పీఎఫ్ సొమ్ము జమ అవుతుంది.







అమ్మవారి పటాలు, గాజులు కొనుగోలు చేస్తూ...

వరలక్ష్మీ.. నమస్తుభ్యం

● నేడు రెండో శ్రావణ శుక్రవారం
● కిటకిటలాడిన విజయనగరం మార్కెట్

విజయనగరం టౌన్ : శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజుగా మహిళల నమ్మకం. ఈ రోజున తమ శక్తి కొలదీ అమ్మవారిని కొలుస్తారు. పిండి వంటలతో పాటు వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి నివేదిస్తారు. బంగారం, వెండితో అమ్మవారిని అలంకరిస్తారు. సంప్రదాయ బద్ధంగా ఈ పూజను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పైడిమాంబ ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, జ్ఞాన సరస్వతి ఆలయం, సంతోషిమాత ఆలయంతోపాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో శ్రావణ మాస పూజలు నిర్వహణకు నిర్వహకులు, అర్చకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

మార్కెట్ కిటకిట..

శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా గురువారం సాయంత్రం విజయనగరం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకూ వర్షం కురవడంతో కాస్త ఇబ్బంది పడ్డారు. పూజా సామగ్రి ధరలు కూడా పెరిగాయి.. కొబ్బరికాయలు, వివిధ రకాల పండ్ల ధరలు కూడా పెరిగాయి. స్వీట్ షాపులు కూడా కొనుగోలు దారులతో కిటకిటలాడాయి.



కన్యాకాపరమేశ్వరి ఆలయం వద్ద కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న మార్కెట్

నవ వధువులకు ప్రత్యేకం..

(బొండపల్లి)

శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. పెళ్లి అయిన తర్వాత వచ్చే తొలి శ్రావణంలో నవ వధువులతో ఈ వ్రతం చేయిస్తారు. ఈ వ్రతం చేయడం వల్ల భర్త ఆరోగ్యం, ఆయుషు బాగుంటుందని మహిళల విశ్వాసం. తోటి ముత్తైదువుల ఆశీస్సులు పొందేందుకు పూర్ణాలు, గారెలతో వాయనాలు ఇస్తారు.

వ్రత విధానం

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటు చేయాలి. దీనిపై అమ్మవారి ఫొటో అమర్చుకోవాలి. పూజాసామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంటికి తోరణాలు కట్టుకోవాలి. అక్షితలు, పసుపు గణపతిని సిద్ధంగా ఉంచుకోవాలి.

కావలసినవి

పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు, ఎర్రటి వస్త్రం, గంధం, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరణాలు కట్టుకోవడానికి దారం, టెంకాయలు, దీపపుకుందులు, ఐదు ఒత్తులు, హారతి ఇవ్వడానికి అవసరమైన వస్తువు, దీపారాధనకు నెయ్యి, కర్పూరం, ఆగరువత్తులు, బియ్యం, శనగలు మొదలైనవి...



పండ్లు కొంటూ...



బంగారం షాపు నుంచి వస్తున్న మహిళలు



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న దృశ్యం



పూలు కొంటున్న మహిళలు



గంటస్తంభం రోడ్డులో...

నష్టాలు అధిగమిస్తాం

● కనీస చార్జీ తగ్గింపుతో పెరగనున్న ఓఆర్
● బడి బస్సులు పెంచుతాం
● దసరాకు ప్రత్యేక బస్సులు
● విజయనగరం డిపో మేనేజర్ వేణుగోపాల్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

(విజయనగరం టౌన్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం డిపో పరిధిలో నష్టాలను అధిగమించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. నష్టాల నుంచి గట్టెక్కేందుకు ఉన్న అన్ని ప్రయత్నాలను ఇప్పటికే ప్రారంభించాం. ఓఆర్ (ఆక్యుపెన్సీ రెషియో)ను పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాయితీ కార్డుల విక్రయాల్లో డిపో ముందంజలో ఉందని మేనేజరు ఎన్‌వీఎస్ వేణుగోపాల్ 'ఆంధ్రజ్యోతి'కి గురువారం వివరించారు.

ఆంధ్రజ్యోతి: నష్టాల్లో ఉన్న డిపోను ఏవిధంగా గట్టెక్కిస్తారు?

డీఎం: విజయనగరం డిపో రూ.16 లక్షలు నష్టాల్లో ఉంది. నష్టాలకు కారణాలు తెలుసుకుని ప్రత్యామ్నాయం ఆలోచన చేశాం. పూర్తిగా ఈ డిపోను నష్టాల నుంచి గట్టెక్కేలా కృషి చేస్తున్నాం. ఇందుకు ప్రయాణీకులు సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: చార్జీలు తగ్గింపు కేవలం మెట్రో బస్సులకేనా?

డీఎం: ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కేవలం మెట్రో బస్సులకే కనీస చార్జీని తగ్గించాం. విజయనగరం నుంచి విశాఖకు వెళ్లే మెట్రోలకు సంబంధించి ప్రతి రోజూ 86 సింగిల్ ట్రిప్పులు తిరుగుతాయి. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి వై జంక్షన్, వీటీ అగ్రహారం, జిల్లా కోర్టు ఇలా ఈ స్టాప్స్‌లో దిగేవారు ఎక్కువమంది గతంలో ఆటోలను ఆశ్రయించేవారు. చార్జీలు తగ్గించిన నేపథ్యంలో బస్సులు ఎక్కుతారని ఆశిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: బడిబస్సులు వల్ల ప్రయోజనం ఎంత?

డీఎం: విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులు తిరుగుతున్నాయి. బడిబస్సుల పేరిట ఇప్పటికే పలు ప్రధాన రూట్లలో తిప్పుతున్నాం. మరో రెండు బస్సులకు సంబంధించి రూట్ల సర్వే కొనసాగుతుంది.

ఆంధ్రజ్యోతి: రెండో ఆర్టీసీకాంప్లెక్స్ ప్రతిపాదన ఉందా?

డీఎం: విజయనగరం పట్టణంలో రెండో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రతిపాదన దశలోనే ఉంది. వ్యయ, ప్రయాసలతో కూడుకున్నది. ఆర్థిక కష్టాల నుంచి ఆర్టీసీ గట్టెక్కితే ఈ ప్రతిపాదనకు మోక్షం కలిగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: సిటీ బస్సులు ఏర్పాటు చేస్తారా?

డీఎం: ప్రస్తుతానికి సిటీ బస్సులు తిప్పే ఆలోచన లేదు. ఎక్స్‌టెన్షన్ ప్రతిపాదన చేస్తున్నాం. రోడ్ల విస్తరణ పూర్తయిన తర్వాత అధికారుల ఆదేశాల మేరకు అమలు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: పండగలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నారా?

డీఎం: వినాయక చవితికి సంబంధించి రెగ్యులర్ బస్సులే తిరుగుతాయి. దసరా పండుగకు సంబంధించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ ఆర్‌ఎం అప్పన్న కొద్దిరోజుల్లో దీనిపై సమావేశం ఏర్పాటు చేసే అవకాశం వుంది. విజయనగరం డిపో నుంచి ఎన్ని బస్సులు నడపాలన్న దానిపై ప్రతిపాదనలతో సిద్ధంగా ఉన్నాం. డిపో పరిధిలో ప్రయాణీకులరద్దీకి తగ్గట్టుగా బస్సులు నడుపుతాం.

ఏపీజీఈఆర్ సర్వేలో రామభద్రపురం ముందంజ

● ఆ శాఖ రాష్ట్ర పరిశీలకుడు కృష్ణారావు

రామభద్రపురం: ఏపీ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(ఏపీజీఈఆర్) సర్వేలో రాష్ట్రంలోనే రామభద్రపురం మండలం ముందంజలో ఉందని రాష్ట్ర సహిత విద్య సలహాదారు ఎన్ఎస్ఆర్ కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎంఈవో ఎ.తిరుమల ప్రసాద్ అధ్యక్షతన రామభద్రపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సర్వేకు సహకరించిన సీఆర్పీలు, ఎల్‌డీఏ, ఐఈఆర్‌టీ సిబ్బందిని అభినందించారు. విద్యాశాఖ నమోదు చేసిన బడిఈడు పిల్లలకు గతఏడాది ప్రజాసాధికారిత సర్వేలో నమోదు చేసిన పిల్లలకు వ్యత్యాసం ఉందని తెలిపారు. తిరిగి సర్వే చేయాలని విద్యాశాఖ ఇచ్చిన సూచనల మేరకు సర్వే చేయించామన్నారు. ఇప్పటికీ కొన్ని మండలాల్లో సర్వే పూర్తి కాలేదని తెలిపారు. కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ఏఎంవో అల్లు వెంకటరమణ, సీఆర్‌పీలు, ఐఈఆర్‌టీలు పాల్గొన్నారు.



సర్వే సిబ్బందిని అభినందిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు కృష్ణారావు

కిరోసిన్‌కు కోత... రైతుకు మోత!

● తెలుపు కార్డుదారులకు నిలిపివేసిన సరఫరా ● మూలకు చేరిన కిరోసిన్ మోటారు ఇంజిన్లు ● ఎండిపోతున్న వరినారు మడులు ● ఆందోళనలో రైతులు

గంట్యాడ: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కిరోసిన్‌తో పని చేసే మోటారు ఇంజిన్లను గతంలో రైతులకు సరఫరా చేశారు. ప్రస్తుతం కిరోసిన్ అందుబాటులో లేకపోవడం, రేషన్‌డిపోల ద్వారా కార్డుదారులకు పంపిణీ నిలిపివేయడంతో ఈ ఇంజిన్లు మూలకు చేరాయి. వరాభావం వల్ల వరినారు ఎండిపోతున్నా నీరు పెట్టలేక రైతులు విలవిల్లాడుతున్నారు. ఈవిషయమై వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

అక్కరకు రాని మోటారు ఇంజిన్లు

కొన్నళ్ల కిందట వ్యవసాయ శాఖ రైతులకు 50శాతం రాయితీపై కిరోసిన్ మోటారు ఇంజిన్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 6వేలు వరకూ కిరోసిన్ మోటారు ఇంజిన్లు అందించినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పంటలకు చెరువులు, బావుల వద్ద నుంచి నీరు తోడుకోవచ్చన్న లక్ష్యంతో వీటిని తక్కువ ధరకే రైతులకు అందజేశారు. ఇంజిన్ ఆన్‌చేయడానికి పెట్రోలు ఉపయోగించి తరువాత కిరోసిన్ వెర్షన్‌లోకి మార్చు చేసుకునేవారు. వీటిలో ఒక లీటరు కిరోసిన్ వేస్తే గంటపాటు పనిచేస్తుంది. తెల్లరేషన్ కార్డు కలిగిన రైతులకు ప్రభుత్వం ఇచ్చే కిరోసిన్‌తో ఇంజిన్లు వినియోగించి ఎండిపోతున్న పంటను కాపాడుకునేవారు. కార్డులేనివారు కార్డుదారుల వద్ద, బ్లాక్‌లో కిరోసిన్ కొనుగోలు చేసుకుని ఈ ఇంజిన్లు వాడుకునేవారు.





కిరోసిన్ ఆయిల్ ఇంజిన్‌తో పంటకు నీటిని తడుపుతున్న దృశ్యం

కార్డుదారులకు నిలిచిన కిరోసిన్ సరఫరా

ఇదిలావుంటే గత కొద్ది నెలలు నుంచి తెల్లకార్డులకు ఇచ్చే కిరోసిన్‌పై ప్రభుత్వం కోత పెట్టింది. గత నెలలో కొందరికే కిరోసిన్ సరఫరా చేసింది. బయట కొనుగోలు చేద్దామన్నా దొరకని పరిస్థితి. ఇంజిన్లను కిరోసిన్ నుంచి డీజిల్‌కు మార్పు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. వర్షాలు లేక వరినారు మడులు ఎండిపోతున్నాయి. కిరోసిన్ ఇంజిన్ మోటార్లతో చెరువుల్లో నీటిని తోడి మడులు తడుపుదామంటే కిరోసిన్ కొరత. దీంతో రైతులు అధిక మొత్తం చెల్లించి బ్లాక్‌లో కిరోసిన్ కొనుగోలు చేసుకుంటున్నారు. పేద రైతులు ఈ మోటార్లను వాడడం మానేశారు. దీంతో అవి మూలకు చేరాయి. సంబంధిత అధికారులు స్పందించి మోటారు ఇంజిన్లు కలిగిన వారికి కిరోసిన్ సరఫరా చేసేలా చర్యలు చేపట్టాల్సివుంది.

కిరోసిన్ దొరకడం లేదు



వర్షాభావంతో వరినారు మడులు ఎండిపోతున్నాయి. కిరోసిన్ మోటారు ఇంజిన్లు ఉన్నా, కిరోసిన్ దొరక్క నీరు తోడుకోలేకపోతున్నాం. ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన ఇంజిన్లు ఉపయోగం లేకుండా పోయింది. జిల్లా అధికారులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలి.

- కరక శ్రీనివాసరావు, రైతు, కొర్లాం

కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా



జిల్లాలో గతంలోని కిరోసిన్, డీజిల్, పెట్రోలు మోటారు ఇంజిన్లు ఇచ్చాం. కిరోసిన్ ఇంజిన్లు విషయానికి వచ్చేసరాకి సమస్య ఉంది. కిరోసిన్ అందుబాటులో లేని పక్షంలో పెట్రోలుతో పనిచేసుకోవచ్చు. రైతుల నుంచి వినతులు వస్తున్నాయి. ఈవిషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాను.

- లీలావతి, జేడీ, వ్యవసాయ శాఖ

అవకాశాలు అందిపుచ్చుకోండి

● వ్యక్తిత్వ వికాస నిపుణుడు, డాక్టరు యండమూరి వీరేంద్రనాథ్

గరివిడి: నేటి పోటీ ప్రపంచంలో అవకాశాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ముందుకుసాగాలని రచయిత, వ్యక్తిత్వ వికాసనిపుణుడు డాక్టరు యండమూరి వీరేంద్రనాథ్ చెప్పారు. గరివిడిలోని అవంతి ఇంజనీరింగు కళాశాలలో గురువారం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పోటీ తీవ్రంగా వుందన్నారు. పోటీ వున్నప్పుడు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. జీవితంలో లక్ష్యం నిర్దేశించుకోవడం కష్టమని, నిర్దేశించుకున్న తరువాత శ్రమించాల్సి ఉంటుందని చెప్పారు. మారుతున్న కాలానికి అణుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కొంత పుంతలు తొక్కుతున్నదన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోకపోతే ఎక్కడి వారు అక్కడే అన్న చందంగా మిగిలిపోతారని తెలిపారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బి.శంకరప్రసాద్, ఏవో అనిల్ కుమార్, బి.కళ్యాణి, ఎం.మాధురి, డాక్టరు ప్రసాద్‌రావు, ఎం.శ్రీనివాసరావుతో పాటు పలు విభాగాలకు చెందిన ఇంజనీరింగు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యండమూరి

గల్ఫ్‌లో ఉద్యోగాల పేరిట మోసం

● మానవ అక్రమ రవాణా అరికట్టాలి ● త్వరలోనే కొత్తచట్టంపై కేంద్రం కసరత్తు
● రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి



విలేఖరులతో మాట్లాడుతున్న శ్రీవాణి

వియ్యంపేట(కొత్తవలస రూరల్): గల్ఫ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని కొందరు దళారులు మాయ మాటలు చెప్పి మోసపుచ్చుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. వియ్యంపేటలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడారు. ప్రపంచంలో ప్రతీ 30సెకన్లకొక మనిషి అదృశ్యమవుతున్నారని చెప్పారు. ఇప్పటికీ 2కోట్ల10లక్షల మంది ఆచూకీ లభ్యం కాలేదన్నారు. మానవుల అవయవాలతో భారీ వ్యాపారాలు సాగించడం, మహిళలు, యువతులను వ్యభిచార గృహాలకు అమ్మకాలు చేపట్టడం వంటి సంఘ విద్రోహ చర్యలకు పాల్పతుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా 80లక్షల మంది మహిళలను బలవంతంగా వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుబాయ్, గల్ఫ్ వంటి ఇతర దేశాల్లో ఉద్యోగాలిప్పిస్తామంటూ మాయమాటలు, డబ్బును ఎరగా చూపి చిన్న వయసుగల ఆడపిల్లల్ని బానిసలుగా మార్చేస్తున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయన్నారు. సైబర్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతూ బ్రోకర్లు ఆన్‌లైన్‌లోనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారంటూ ఆమె విచారం వెల్లిబుచ్చారు. ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా నేరస్తులను కఠినంగా శిక్షించే ప్రయత్నాలు చేసినా చట్టంలోని పలు అంశాలను వారికనుగుణంగా మార్చుకుంటూ తప్పించుకుంటున్నారన్నారు. నిర్భయ తరహాలో హ్యూమన్ ట్రాఫికింగ్‌ను అరికట్టే దిశగా కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టేందుకుగానూ కేంద్రప్రభుత్వం కసరత్తును ప్రారంభించిందన్నారు. ఆమె వెంట సీఐ లలిత ఉన్నారు.

What is Composite Cash Credit?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers, c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these
23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HC*l* డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HC*l* ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nac*l* జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బొనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) పూటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KC*l* బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫెల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి 2) బి 3) డి 4) సి 5) డి 6) బి 7) బి 8) బి 9) ఎ 10) బి 11) సి 12) డి 13) ఎ 14) ఎ 15) సి 16) ఎ 17) బి 18) సి 19) డి 20) సి 21) ఎ 22) సి 23) సి 24) బి 25) డి 26) డి 27) సి 28) సి 29) ఎ 30) బి 31) ఎ 32) సి 33) డి 34) డి 35) డి 36) బి 37) సి 38) ఎ 39) ఎ 40) బి 41) బి 42) సి 43) డి 44) ఎ 45) బి 46) ఎ 47) బి 48) సి 49) ఎ

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**
విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బీహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటిసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్ ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటిస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డ్ కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

రేపు ప్రధానోపాధ్యాయుల సమావేశం

గరుగుబిల్లి: స్థానిక ఎమ్మార్సీ భవనంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించనున్నట్టు ఎంఈవో ఎన్.నాగభూషణరావు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు రోల్ సమాచారం, కేడర్ వారీ పట్టికలు, పుస్తక కొరత వివరాలతో విధిగా హాజరుకావాలన్నారు. సమావేశం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సింగిల్ టీచర్స్‌తో సమావేశం ఉంటుందన్నారు. మండలంలో 155 పోస్టులకు గాను 151 మంది చేరారన్నారు.

జిల్లాలో 61,665 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

గరుగుబిల్లి: జిల్లాలో 61,665 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ సి.చైతన్య చెప్పారు. గురువారం మండల కేంద్రంలో వ్యాక్సిన్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలో వ్యాక్సిన్ వేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 కోట్ల మంది పిల్లలు ఉన్నారన్నారు. ఈ వ్యా క్సిన్‌తో ఎటువంటి ప్రమాదం లేదన్నారు. ఈ పరిశీలనలో వైద్యులు డాక్టర్ ఎన్.రజని, డాక్టర్ ఆర్‌వీ రేవతి, ఎంపీహెచ్ఈవో బొత్స శ్రీరా ములు నాయుడు, ఉన్నారు


శిబిరాన్ని పరిశీలిస్తున్న యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ చైతన్య

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి కేంద్రీకరించండి

పార్వతీపురం: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి కేంద్రీకరించాలని వ్యవసాయశాఖ ఏడీఏ కె.తిరుపతిరావు సూచించారు. గురువారం బందలుప్పి క్లస్టర్ పరిధి పెదబొండపల్లిలో ఆత్మ ఆధ్వర్యంలో సుమారు 100 మంది రైతులకు ద్రవ జీవామృతం తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న సలహాలను, సూచనలను రైతులు పాటిస్తే ఎంతో మేలని అన్నారు. ఈ కార్యక్రమంలో 10 వేల లీటర్ల ద్రవ జీవామృతాన్ని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసూనారాణి, ఎంపీఈవోలు ఎం.వంశీకృష్ణ, కె.రామారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆత్మ అధికారులు పాల్గొన్నారు.


జీవామృతం తయారీపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

భూసమస్యలు పరిష్కరించుకోండి

ఎం.అల్లువాడ (జియ్యమ్మవలస): రైతులకు భూసమస్యలుంటే వెంటనే పరిష్కరించుకోవాలని పార్వతీపురం ఆర్‌డీవో సుదర్శనదొర అన్నారు. గురువారం ఎం.అల్లువాడలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లింగాలవలస గ్రామ ఎంపీ ప్రాథమిక పాఠశాలలో 10 మంది విద్యార్థులే ఉన్నారని, రెండు భవనాలు ఉన్నాయని, ఒక భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి అప్పగించాలని గ్రామస్థులు ఆర్డీవో దృష్టికి తెచ్చారు. మండల విద్యాశాఖాధికారితో మాట్లాడి వెంటనే ఒక భవనాన్ని అంగన్‌వాడీకి అప్పగించాలని ఆర్డీవో సుదర్శనదొర ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివజగన్మోహనరావు, వీఆర్‌వోలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకత తెలపండి

కురుపాం: తల్లిపాలు ఆవశ్యకతను గర్భిణిలకు, బాలింతలకు తెలియజేయాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. గురువారం కురుపాంలో ఐసీడీఎస్ పీవో కె.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏకరూప దుస్తులు అందజేశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఎంపీడీవో పైడితల్లి, ఐసీడీఎస్ పీవో కె.రాజ్యలక్ష్మి, కురుపాం, జియ్యమ్మవలస అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వల్లో పూడికతీత

కొమరాడ: మండల కేంద్రంలో కాల్వల్లో పూడికలను ఈవో పీఆర్‌డీ కేకేకే వర్మ ఆధ్వర్యంలో తీశారు. బుధ, గురువారాల్లో భారీ ఎత్తున కాల్వల్లోని పూడికలను తీయడంతో పరిశుభ్రంగా కనిపించాయి.

రేపు ఐటీడీఏ వద్ద గిరిజన సంఘాల ధర్నా

పార్వతీపురం: గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఐటీడీఏ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు గిరిజన సంఘాల నాయకులు గురువారం చెప్పారు. జిల్లాలో గిరిజనులు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని ఆరోపించారు. ఐటీడీఏలో పీవో వ్యక్తిగత సిబ్బందిలో కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారని, పీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఐటీడీఏలో గిరిజనే తరులు ఆధిపత్యంపెరగడంతో గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు శశిభూషణ్, ఈశ్వరరావు, రేగిడి అర్జున్ దొర, సీతారాం, పార్వతీశం పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న గిరిజన నాయకులు

తాత్కాలిక ఉద్యోగుల రెగ్యులర్

పార్వతీపురం: ఐటీడీఏలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల్లో ముగ్గురు ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఉద్యోగులకు అందించారు. బి.భువనేశ్వరరావు, ఎస్.నీలకంఠం, డీవీ రామకృష్ణలను రెగ్యులర్ చేస్తూ ఆదేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రభాకరరావు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా పోలీసులు

కురుపాం: వృద్ధులకు అండగా పోలీసులు, చట్టాలు ఉన్నాయని కురుపాం ఎస్ఐ వి.బాలా జీరా వు భరోసా ఇచ్చారు. గురువారం కురుపాం పోలీస్‌స్టేషన్‌లో వృద్ధమిత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదం డ్రులను పిల్లలు సక్రమంగా చూసుకోవలసిన బాధ్య త ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.గౌరీ శంకరరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ బాలాజీరావు

ఓటు హక్కు కోసం 297 దరఖాస్తులు

గరుగుబిల్లి: మండలంలోని 46 పోలింగ్ కేంద్రాల పరిధిలో కొత్తగా ఓటు హక్కు పొందేందుకు 297 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి చెప్పారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఫారమ్-6లకు 19 సంవత్సరాలలోపు వారు 185 మంది, 21 సంవత్సరాలలోపు 112 మంది నుంచి దరఖాస్తులు అందించారన్నారు.

రెండు బైకులు ఢీ : ఇద్దరికి గాయాలు

పార్వతీపురం టౌన్: మోటారు బైకులు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బిల్లగుడ్డివలస గ్రామానికి చెందిన కె.రమేష్, మిన్నారావు గురువారం సాయంత్రం పార్వతీపురం నుంచి స్వగ్రామానికి మోటార్ బైక్‌పై వెళుతున్నారు. కోరీ గ్రామం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మోటార్ బైక్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రమేష్, మిన్నారావు గాయాలయ్యాయి. ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యులు చికిత్సను అందించారు. ఔట్‌పోస్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


చికిత్స పొందుతున్న రమేష్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

నిధులు భద్రం.. అందని వేతనం

ఉపాధి పనులు చేపట్టడంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. కూలీల వేతనాల చెల్లింపులో మాత్రం ఆ ముందుచూపు కనిపించడం లేదు. వేతన బకాయిలు కోట్లరూపాయల్లో పేరుకుపోతున్నాయి. కూలీలకు వేతనాలను అధికారులే బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు. ఆధార్ ఇబ్బందుల కారణంగా కొందరికి వేతనాలు జమకావడం లేదు. ఉపాధి కూలీల బ్యాంకు, పోస్టల్ ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈమేరకు జిల్లాలోని ఉపాధి వేతనదారుల బ్యాంకుఖాతాలకు అధికారులు ఆధార్ సీడింగ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. జిల్లాలో ప్రస్తుతం 36వేల మంది వేతనదారులకు కూలి డబ్బులు అందటం లేదు. కూలీలకు అందించాల్సిన రూ.10కోట్ల 72 లక్షలు బ్యాంకు ఖాతాల్లోనే మూలుగుతోంది. నెలల తరబడి వేతనాలు అందక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 34 మండలాల్లో 8లక్షల 69వేల 309 మందికి జాబ్ కార్డులున్నాయి. 8లక్షల 14వేల 650 జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్ చేశారు. వీరిలో 6లక్షల 70వేల మందికి బ్యాంకు ఖాతాలున్నాయి. జాబ్ కార్డులు కలిగిన వారికి 54, 700 మందికి, అలాగే బ్యాంకు, పోస్టల్ ఖాతాలున్న 84వేల మందికి ఆధార్ సీడింగ్ కావాల్సి ఉంది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ఈనెల 10కి ఉపాధి వేతనదారులకు బ్యాంకు, పోస్టల్ ఖాతాలకు ఆధార్ సీడింగ్ ప్రక్రియ పూర్తిచేసి కూలీలకు డబ్బులు అందించేలా ఉపాధి అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని మండలాల ఉపాధి అధికారులకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఈలోగా కూలీలకు వేతనాలు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. జాబ్ కార్డులకు ఆధార్ సీడింగ్ అయినా, వేతనదారుల బ్యాంకు, పోస్టల్ ఖాతాలకు ఆధార్ సీడింగ్ అయినా కూలి డబ్బులు అందించాలని జిల్లా అధికారులు సూచించారు. 36వేల మందికి కూలి డబ్బులు అందాల్సి ఉండగా, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా 99వేల లావాదేవీలకు డబ్బులు అందించేందుకు చర్యలు చేపట్టారు.

వేర్వేరుగా సీడింగ్ పనులతో ఇబ్బందులు

ఉపాధి కూలీల జాబ్‌కార్డులకు ఒకసారి, బ్యాంకు, పోస్టల్ ఖాతాలకు ఒకసారి ఆధార్ సీడింగ్ చేయడంతో వేతనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు చేసినపుడే బ్యాంకు ఖాతా తెరిచి, బ్యాంకు ఖాతా, జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్ చేస్తే బాగుంటుంది. బ్యాంకు, పోస్టల్ ఖాతా తెరవటానికి అధికారులు ఆధార్ పత్రాలను తీసుకుంటున్నప్పటికీ వాటిని సీడింగ్ చేయక పోవడంతో వేతనదారులకు అవస్థలు తప్పటం లేదు.

వాహన యోగం

సొమ్ము విడుదలయ్యాక స్వయం సహాయక సంస్థ ఖాతాకు జమ చేస్తారు. ఈ పథకం అమలుకు రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఒక్కో మండలాన్ని మాత్రమే ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా వేపాడ మండలం, చిత్తూరు జిల్లాలో గుడుపల్లె మండలం, శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట మండలం, తూర్పుగోదావరి జిల్లాలో వై.రామవరం మండలం, అనంతపురం జిల్లా గుడిబంద మండలం ప్రకాశం జిల్లాలో యర్రగొండపాలెం మండలాలకు ప్రాధాన్యం కల్పించారు. ఈ జిల్లాల్లో పథకం విజయవంతమైతే అన్ని జిల్లాలకు విస్తరిస్తారు. జిల్లాకు సంబంధించి ఎంపిక చేసిన వేపాడ మండలంలో సగానికిపైబడి గ్రామాలు మారుమూలన వున్నాయి. సరైన రహదారి సదుపాయాలు లేవు. ఈ మండలానికి ఆర్టీసీ బస్సు సదుపాయం లేదు. విశాఖ-అరకు ప్రధాన రహదారిలో వున్న రెండు, మూడు గ్రామాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. మిగిలిన ప్రాంతాలకు కాలినడక లేకుంటే ద్విచక్రవాహనాలు, ఆటోల్లో ప్రయాణం చేయాల్సి వుంటుంది. చాలా గ్రామాలకు ఆటోలు కూడా వెళ్లవు. మార్కెట్, విద్య, ఆరోగ్యం తదితర వాటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంతోనే వేపాడ మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారి అనందం వ్యక్తం చేశారు.

మేలు జరిగేదిలా..

రెండు కుటుంబాలకు చెందిన ఇద్దరికి రెండు వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం నిధులు సమకూర్చనున్నది. రూ.6.50లక్షల వరకు రుణ పరిమితి వుంటుంది. ఈ నిధులతో మూడు లేదా నాలుగు చక్రాల వాహనాన్ని కొనుగోలు చేసుకోవచ్చు. అయితే ఈ రుణం పొందే యజమాని స్వయం సహాయక సభ్యురాలుగా కొనసాగుతుండడంతో పాటు అక్షరాస్యత కలిగి వుండాలి. డ్రైవింగ్ లైసెన్సు వున్న ఒక వ్యక్తిని నియమించుకోవాలి. అతనికి నెలకు జీతం ఇవ్వగలగాలి. వడ్డీ లేని రుణానికి సంబంధించిన నెల వారి వాయిదాలు కట్టగలగాలి. ఎటువంటి వడ్డీ లేకుండా ఆరేళ్ల వరకు రుణం వాయిదాలు చెల్లించవచ్చు. ఈ తంతు జరుగుతుండగానే కుటుంబం నుంచి ఒకరు డ్రైవింగ్ నేర్చుకోవాలి. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలి. తీసుకున్న రుణానికి వాయిదాలు పూర్తయిన తరువాత ఆ వాహనం పొందిన లబ్ధిదారునికి యజమానిగా ధ్రువీకరణ పత్రాలు బదిలీ చేస్తారు. ఇలా సొంత వాహనం ద్వారా రవాణా పరంగా మూరు మూల గ్రామాల ప్రజలకు విద్య, ఆరోగ్యం, వ్యాపార సేవలు మెరుగుపడతాయన్నది ప్రభుత్వ భావన.

మంచి ఆలోచన

మూరు మూల గ్రామాల నుంచి వివిధ అవసరాల కోసం పట్టణాలకు వెళ్లేందుకు వాహన సదుపాయం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ప్రసవం సమయం, అనారోగ్య పరంగా అత్యవసర వైద్యం కావలసినప్పుడు, విద్యార్థులు, నిరుద్యోగులకు పరీక్షల సమయంలోను ఆయా గ్రామాల ప్రజలకు రవాణ సదుపాయం లేక నష్టపోయిన సందర్భాలు వున్నాయి. ఈ పరిస్థితులను నివారించేందుకు రాష్ట్ర మఖ్యమంత్రి వేపాడ మండలాన్ని ఎంపిక చేయడం ఆనందదాయకం.

- కోళ్ల లలితకుమారి, శాసన సభ్యురాలు, శృంగవరపుకోట

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తప్పనిసరి

ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు అందాలి

రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

విశాఖపట్నం : రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రోస్టర్ పాయింట్ అనుసరించి రిజర్వేషన్లు, అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్లను విధిగా అమలు చేయాలని అధికారులను ఏపీ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు జరుగుతున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్‌పై సమీక్షించారు. ఈ సదర్భంగా కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఆయా పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి గిరిజనుడికీ చేరేలా చూడాలన్నారు. గిరిజనుల సమస్యలపై కమిటీ ఫిర్యాదులు స్వీకరిస్తుందని, వాటిని అధికారులు తక్షణం పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ప్రతి అధికారి బాధ్యతతో పని చేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాల్లో గిరిజనులు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. వ్యాధులు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు రాకుండా దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



అధికారులతో సమీక్షిస్తున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలి

ఎమ్మెల్యే కేఎస్ఎస్ రాజు మాట్లాడుతూ ఏజెన్సీ 11 మండలాలే కాకుండా మైదానప్రాంతంలోని వి.మాడుగుల నియోజకవర్గంలో 20 గిరిజన గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలన్నారు. దీనికి సమాధానంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా శాఖల సంబంధించి నిధుల ద్వారా మైదాన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు.

అక్రమ మైనింగ్‌లు ఆపాలి

గిరిజన ప్రాంతంలో అక్రమ మైనింగ్ ద్వారా నల్ల రాయి క్వారీలు నడుపుతున్నారని, వాటికి అనుమతి ఎవరిచ్చారో చెప్పాలని అధికారులను ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రశ్నించారు. వి.మాడుగుల మండలంలో గిరిజనులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదని, దీంతో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. అనేక మంది నకిలీ గిరిజన ధ్రువీకరణ పత్రాలు పొంది ప్రభుత్వ పథకాలను అక్రమ మార్గంలో పొందుతున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని కోరారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి

శాసనమండలి సభ్యులు విట్టపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించి గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు సక్రమంగా అందడం లేదన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చదివించే ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంత్రాక్స్‌పై అవగాహన కల్పించాలి

శాసనమండలి సభ్యురాలు టి.రత్నాబాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంత్రాక్స్ వ్యాధిబారిన పడి అనేకమంది గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొన్నార న్నారు. ఇటువంటి వ్యాధులు గిరిజన ప్రాంతంలో ఎందుకొస్తున్నాయనేది గుర్తించేందుకు వైద్య కళాశాలల విద్యార్థులతో గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచించారు.

మలేరియా మందు పిచికారీ చేయాలి

అరుకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా జ్వరాలు ఎక్కువగా ఉన్నందున అన్ని గ్రామాల్లో మలేరియా నివారణ మందును పిచికారీ చేయాలన్నారు. దీనికి కలెక్టర్ సమాధానమిస్తూ ఇప్పటికే ఏజెన్సీలో తొలివిడత 2500 గ్రామాల్లో స్ప్రేయింగ్ పూర్తయిందని, అవసరమైతే ఎమ్మెల్యే సూచన మేరకు మిగిలిన వెయ్యి గ్రామాల్లో కూడా స్ప్రేయింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.

చికెన్ ధరలు


	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	65	57
విత్‌స్కిన్	100	98
స్కిన్‌లెస్	110	116

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నాణ్యత లేకుంటే నిధుల రికవరీ

● ఆక్టోబరు 2 నాటికి 1.25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి ● కలెక్టర్ వివేక్ యాదవ్

గజపతినగరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో అమలు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే నిధులు రికవరీ చేస్తామని కలెక్టర్ వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ గజపతినగరం మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబరు 2 నాటికి మూడో విడతగా 1.25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యం అని, ఇందులో భాగంగా గజపతినగరం మండలంలో 3,840 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. గతంలో చేసిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించినట్టు తెలిసిందని, ప్రస్తుతం పనులను పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పనులకు గుర్తించిన ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకను మండల స్థాయి కమిటీ అనుమతులతో తీసుకెళ్లాలని, ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని, అనధికారంగా తరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ, మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. బూదేవిపేట, బంగారమ్మపేట, దావాలపేట తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని విన్నవించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు కొనుగోలు చేసిన వంట పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఆర్వీ రమణమూర్తి, ప్రత్యేకాధికారి ఆశాదేవి, ఎంపీడీవో కృష్ణవేణి, ఉద్యానవన శాఖ ఏడీ జి.లక్ష్మి, ఏడీఏ అన్నపూర్ణ, ఏవోటీ సంగీత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

బొండపల్లి: జిల్లాలో అక్టోబరు 2 నాటికి 1.25 లక్షల మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తిచేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. గురువారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఓడీఎఫ్ గ్రామాలపై సమీక్షించారు. మండలంలో రెండో విడతల్లో 30 పంచాయతీల్లో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేశామని, మూడో విడతగా 11 పంచాయతీల్లో 3,500 మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీవో ఎం.ప్రకాశరావు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ, నిర్మాణాల్లో నాణ్యతా లోపం లేకుండా పర్యవేక్షించాలని, సూచించారు. సామూహిక మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ అందించాలని జడ్పీటీసీ బాలాజీ విన్నవించారు. దీంతో పంచాయతీ నిధులు వెచ్చించి, సిన్‌టెక్ ట్యాంకులు మాదిరి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో అనిత, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఎంవీ రమణమూర్తి, ప్రత్యేకాధికారిణి కె.బాలాత్రిపుర సుందరి, తహసీల్దార్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

● కలెక్టర్ పొలం బాట

గజపతినగరం: కొత్త శ్రీరంగరాజపురం, లింగాలవలస గ్రామాల్లో కలెక్టర్ వివేక్ యాదవ్ పర్యటించి, వరినాట్లు పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వరినాట్లు వేయలేని పరిస్థితి ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మరో 15 రోజుల్లో వర్షాలు కురవకుంటే ప్రత్యామ్నాయ పంట వైపు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొంటే ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వ్యవసాయ శాఖ జేడీ లీలావతి తెలిపారు. దమ్ము, దుక్కు సెట్లు ఇంతవరకు మంజూరు కాలేదని రైతులు వివరించగా, ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే అందజేస్తామని కలెక్టర్ బదులిచ్చారు. అనంతరం రైతలకు భూసార పరీక్షల కార్డులు, కౌలురైతులకు గుర్తింపుకార్డులు అందజేశారు. అలాగే లోగిశ గ్రామంలో ఉద్యానవన శాఖ ద్వారా సాగు చేస్తున్న రాయపూర్ జామ, యాపిల్ బేర్‌పండ్ల తోటలను పరిశీలించారు.



కొత్తశ్రీంరగరాజపురంలో వరిపంట పరిశీలిస్తున్న కలెక్టర్

● డంపింగ్ యార్డు పరిశీలన

గజపతినగరం మేజర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర యూనిట్‌ను కలెక్టర్ వివేక్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తయారీ కేంద్రం పనితీరుపై ఆరా తీశారు. సేకరించిన చెత్త నుంచి తడి చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేసి, రైతులకు కిలో రూ.15కు విక్రయిస్తున్నట్టు ఈవోపీఆర్డీ జనార్దనరావు కలెక్టర్‌కు వివరించారు. ఇంతవరకు దాదాపు 1350 కేజీల కంపోస్టు ఎరువులను తయారు చేయగా, 200 కేజీలు విక్రయించినట్టు తెలిపారు. తయారీ కేంద్రం వల్ల పంచాయతీ అభివృద్ధికి దోహదపడుతుందని, మరింత ఎరువు ఎక్కువగా తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

● యువతకు ఎయిర్ ఫోర్స్‌లో ఉచిత శిక్షణ

విజయనగరం - (ఆంధ్రజ్యోతి): విజయనగరం పట్టణంలోని రాజీవ్ క్రీడా మైదానంలో సెట్విజ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఎయిర్ ఫోర్స్‌కు సంబంధించిన ఉచి త శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా వ్యాప్తంగా 400 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. నిరుద్యోగ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన యువకులు





పరుగు పందెంలో పాల్గొన్న యువకులు

రాజ్యాంగ హక్కులపై అవగాహన తప్పనిసరి

● జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి

విజయనగరం లీగల్: విద్యార్థి దశ నుంచే రాజ్యాంగ హక్కులు, మౌలిక సూత్రాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి సూచించారు. గురువారం సాయంత్రం పూల్‌భాగ్ కాలనీలోని ఎంఈయూపీ స్కూల్‌లో రాజ్యాంగ హక్కుల ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయసేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ, ప్రాథమిక హక్కులు, విధులు, బాధ్యతలపై అవగాహన ఉన్నపుడే వారి హక్కులతోపాటు సామాజిక సమస్యల సాధనకు దోహవపడతాయన్నారు. సమాజంలో జరిగే రాజకీయ, ప్రభుత్వ పథకాలు విధివిధానాలు సామాజిక సమస్యలపై అవగాహన సదస్సులు నిర్వహించి, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తే విద్యార్థుల్లో మరింత చైతన్యం వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులపై బాధ్యత ఉందన్నారు. ఈ సదస్సులో న్యాయసేవా సంస్థ సభ్యుడు షేక్ రహీమ్, హెచ్ఎం పి.కృష్ణ, కౌన్సిలర్ కె.మహేష్, న్యాయసేవకుడు ఏపీ అశ్వనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న న్యాయసేవా సంస్థ కార్యదర్శి శ్రీహరి, హాజరైన విద్యార్థులు

రెవెన్యూ సేవలు సద్వినియోగం చేసుకోండి

నందిగాం(భోగాపురం) : రెవెన్యూ సేవలను సద్విని యోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మారెడ్డి అన్నారు. నందిగాంలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకో వాలన్నారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదుకాని భూ వివరాలు, సర్వే నెంబర్లులో తేడాలు, తదితర సమస్యలు నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు భూసమస్యలపై చేస్తున్న దరఖాస్తులతోపాటు సంబంధిత జిరాక్స్‌లు జతచేయాల న్నారు. ఈ సదస్సులు నిర్వహించడం రైతులకు ఎంతో ఉపయోగకరమని వీటిని సద్వినియోగం చేసుకోవాని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

నత్తనడకన డంపింగ్ యార్డుల నిర్మాణం

- గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త
- డెంకాడలో పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వైనం


రోడ్డు పక్కనే డంప్ చేసిన చెత్త

డెంకాడ : పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. దీంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఘన వ్యర్థాల నిర్వహణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మండలంలో ఐదు పంచాయతీల్లో డెంకాడ, పెదతాడివాడ, పినతాడివాడ, జొన్నాడ, బొడ్డవలస, పంచాయతీల్లోని గ్రామాలను స్వచ్ఛంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాంటిది డెంకాడ పంచాయతీ మినహా మిగిలిన నాలుగు పంచాయతీల్లో నిర్మాణాలను ఇప్పటికీ ప్రారంభించలేదు.

ఉపయోగాలు...

మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు ప్రారంభిస్తే ప్రజలకు చాలా ప్రయోజనాలు చేకూరుతాయి. వీటితో గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలు పూర్తిగా నివారించవచ్చు. తడిపొడి చెత్తను వేరు చేసి వాటి ద్వారా ఉపయోగపడే వాటిని వినియోగంలోకి తీసుకురావచ్చు. ఎక్కువగా వర్మికంపోస్టు తయారు చేస్తే స్థానికంగా ఉన్న రైతులకు సేంద్రియ ఎరువులుగా ఉపయోగపడతాయి. దీని ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో సేంద్రియ ఎరువలను అందించవచ్చు. వీటి నిర్వహణ ద్వారా కొంత మందికి ఉపాధి అవకాశాలతో పాటు, పంచాయతీలకు ఆదాయం సమకూరుతుంది.

పనులు పూర్తి చేస్తాం...

మండల పరిధిలో మంజూరైన పంచా యతీలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం డెంకాడలో పనులు పూర్తి చేశాం. అక్కివరం, బొడ్డవలస, జొన్నాడ, పెదతాడివాడ, పినతాడివాడ గ్రామాల్లో పనులను త్వరలోనే ప్రారంభిస్తాం.

- జి.నిర్మలాదేవి
ఎంపీడీవో డెంకాడ



ప్రారంభించని డెంకాడ కంపోస్టు యార్డు, పాడైపోతున్న వర్మీ కంపోస్టు తొట్టెలు

‘అవంతి’లో ‘వనం మనం’



మొక్కలు నాటుతున్న ఆధ్యాపకులు, విద్యార్థులు

చెరుకుపల్లి(భోగాపురం) : చెరుకుపల్లి సమీప అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో గురువారం ‘వనం మనం’ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తుండాలన్నారు. చెట్ల వల్ల కలిగే ఉపయోగాలు, వాతావరణ పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంవీజీఆర్‌లో సాంకేతిక సదస్సు

డెంకాడ : చింతలవలస ఎంవీజీఆర్‌లో శుక్రవారం నుంచి రెండు రోజలపాటు రిపేరు రిహబిలిటేషన్ అండ్ రెట్రో ఫిట్టింగ్ ఆఫ్ రీన్ఫోర్స్‌డ్ కొంక్రిట్ ఎలెమెంట్స్ అంశంపై 4,5 తేదీల్లో సాంకేతిక సదస్సు నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్స్‌పాల్ కేవీఎల్ రాజు తెలిపారు. వివిధ యూనివర్సిటీలు నుంచి నిపుణులతోపాటు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మద్రాస్ ఐఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పీఎస్ రావు ఇంజినీర్ ఇన్ చీఫ్ పి.రామరాజు, అల్ట్రాటెక్ సిమెంట్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ దినేష్ చంద్రన్, వరంగల్ ఎన్ఐటీ కె.రామశేషు, ప్రొఫెసర్స్ శ్రీనివాసరావు, తేజశ్వి, రాజీవ్‌కుమార్ పాల్గొంటారన్నారు.

తల్లిపాల విశిష్టతను తెలపండి

- ఎంపీపీ సువ్వాడ వనజాక్షి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సువ్వాడ వనజాక్షి

రామతీర్థం (నెల్లిమర్ల) : తల్లిపాల విశిష్టతపై ప్రతితల్లికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ బోధకులపై ఉందని నెల్లిమర్ల ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. రామతీర్థంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఆమె ప్రారంభించారు. ఐసీడీఎస్ పీవో రమణాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీపీ వనజాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువుల ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. పిల్లలకు ఇచ్చే పాల విషయంలో ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూసే తల్లులకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించాలని సూచించారు. తల్లి పాల వల్ల బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సభలో సర్పంచ్ కోటపాటి పద్మలతతోపాటు సూపర్‌వైజర్లు సత్యవతి, శైలజారాణి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.15 వేలు విలువ చేసే గుట్కా పట్టివేత

భోగాపురం : లింగాలవలస గ్రామంలో సుమారు రూ.15వేలు విలువగల గుట్కాలు పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐలు తారకేశ్వరరావు, మహేష్ గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన కె.గోపి, ఎం.రమణమ్మ రూ.15వేలు విలువ గల గుట్కా ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుబడ్డారని గుట్కాను స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, గుట్కాలు, ఖైనీలు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని ఎక్కడ అమ్మకాలు జరిపినా సమాచారం అందించాలన్నారు.


స్వాధీనం చేసుకున్న గుట్కాతో పోలీసులు

ఎంఆర్ టీకాతో చిన్నారులకు ఆరోగ్య రక్ష



కొండవెలగాడ (నెల్లిమర్ల) : ఎంఆర్ టీకాలతో చిన్నారులకు ఆరోగ్య రక్షణ కల్పించవచ్చని జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు అన్నారు. కొండవెలగాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా వేస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తొమ్మిది నెలల వయసు నుంచి 15 సంవత్సరాల వయసులోపు చిన్నారులకు ఈ వ్యాక్సినేషన్ వేస్తారన్నారు. సమాజంలో ఆరోగ్య వంతులే అధిక సంపన్నులతో సమానమన్నారు. ప్రతి వ్యక్తి తన సంపాదనలో ఆహారం కంటే ఎక్కువ శాతం అనారోగ్య సమయాల్లో ఖర్చు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కొండవెలగాడ పీహెచ్‌సీ వైద్యుడు రొంగలి నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద మూర్తి, ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు, తిరుపతినాయుడు, శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

పోలిపల్లి(భోగాపురం) : రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పోలిపల్లి సర్పంచ్ కర్రోతు సత్యనారాయణ అన్నారు. పోలిపల్లిలో గురువారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన జిప్సంను ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి పూడి నిర్మల, రైతులు పాల్గొన్నారు.

1458 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

పూసపాటిరేగ(కొప్పెర్ల): మండలంలో గల ఆర్డర్, సెయింట్ ప్రాన్సిస్ పాఠశాలతోపాటు క్యాంపస్ ఛాలెంజ్‌ల్లో 1458 మంది పిల్లలకు గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంఆర్. వ్యాక్సిన్‌ను వేసినట్టు వైద్యాధికారి రాజేష్‌వర్మ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ ఆర్‌ఎల్‌ఎన్ శర్మ, హెల్త్ ఎడ్యుకేటర్ శాంతిశ్వరూప్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : ఎంపీపీ కర్రోతు



ముంజేరు(భోగాపురం): విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కర్రోతు బంగార్రాజు అన్నారు. ముంజేరు హైస్కూల్లో మండల పరిషత్ నిధులతో నిర్మించిన సైకిల్ షెడ్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఆనంతరం ఎంపీపీని స్థానికులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	గౌతమ్‌నంద

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	నక్షత్రం

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

రింగురోడ్డు: జమ్ములోని అశోక్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.పావని, సిబ్బంది గురువారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌తో తట్టు, రుబెల్లా వంటి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. గాలి ద్వారా ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని చెప్పారు. న్యూమోనియా, మెదడువాపు తదితర వ్యాధులకు గురవుతారని చెప్పారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. 200మంది విద్యార్థులకు వైద్యసిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బందిపాల్గొన్నారు.



వ్రతంలో పాల్గొన్న విద్యార్థులు

'పల్లవి'లో వరలక్ష్మీ వ్రతం

రింగురోడ్డు:జిల్లా కేంద్రంలోని పల్లవి విద్యామందిర్ హైస్కూల్‌లో గురువారం వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సప్పా శేఖర్ మాట్లాడుతూ శ్రావణ మాసం లో లక్ష్మీదేవి వ్రతం చేయడం వల్ల సుఖసంతోషాలు, సిరిసంపదలతో తులతూగుతారన్నారు. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.పావని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

● బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్

దాసన్నపేట:దళితులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ అన్నారు. గురువారం దళితులపై దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని చెప్పారు. నేటికీ గ్రామాల్లో అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటిని అరికట్టడంలో ఏ ప్రభుత్వం కూడా ముందుకురావడం లేదని తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులు ఒక్కటే దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో బహుజన పార్టీ ప్రతినిధులు సోములు, పాండ్రంకి వెంకటరమణ, అప్పారావు, గౌరినాయుడు, కృష్ణమ్మ, గంగమ్మ, రవి సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జోరువాన!

● ప్రధాన రహదారుల్లో బురద
● లోతట్టు ప్రాంతాలు జలమయం
● కాలువల్లో పూడికతీతపై యంత్రాంగం ప్రత్యేకదృష్టి



విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో గురువారం కూడా వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వాన పడడంతో పట్టణం తడిసిముద్దయింది. ప్రధాన రహదారులు బురదగా మారగా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. ఫుట్‌పాత్, తోపుడుబళ్ల వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ప్రధాన రోడ్ల విస్తరణలో భాగంగా కాలువ నిర్మాణాల కోసం తవ్విన గోతుల్లో నీరు చేరింది. చిన్న మార్కెట్, పెద్దమార్కెట్‌తో పాటు చేపల మార్కెట్ బురదమయమైంది. బుచ్చెన్నకోనేరు, తదితర లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో అవస్థలకు గురయ్యారు. పట్టణంలోని ప్రధానరోడ్ల విస్తరణకు సంబంధించి వర్షం అడ్డంకిగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సగంలో పనులు నిలిచిపోతున్నాయి. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడం వల్ల పండ్లు, పూలు, చిత్రపటాలు కొనుగోలుకు మార్కెట్‌కు వచ్చిన పట్టణవాసులు బురదతో ఇబ్బందులకు గురయ్యారు.



బురదగా మారిన మార్కెట్ రోడ్డు



ప్రధాన కాలువలో చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

కాలువల్లో పూడికతీత

మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది రంగంలోకి దిగారు. మున్సిపల్ కార్యాలయం మీదుగా వెళ్లే కాలువతో పాటు, గంటస్తంభం నుంచి మున్సిపల్ షాపుల మధ్య నుంచి వచ్చే కాలువల్లో పూడికలు తీసి నీరు దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు బాలకృష్ణ పర్యవేక్షణలో మేస్త్రీలు, సార్జంట్‌లు పూడికతీతను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. అలాగే ప్రధాన రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాల్లోనూ కాలువల నుంచి నీరు వెళ్లేలా చూశారు.

తల్లిపాలలోనే రోగ నిరోధక శక్తి

● సీడీపీవో శ్రీదేవి
● సామూహిక సీమంతాలు

విజయనగరం రూరల్:గర్భిణులు ప్రసవమైన పది నిమిషాల్లో బిడ్డకు పాలివ్వాలని, వాటిలో రోగనిరోధక శక్తి ఉంటుందని విజయనగరం ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి అన్నారు. గురువారం పట్టణంలోని వీటీ అగ్రహారం బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు పిల్లలకు పాలు పట్టడం వల్ల ఇద్దరికీ మంచిదన్నారు. కొందరు పాలుపట్టకపోవడం వల్ల రొమ్ముక్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. డబ్బా పాలను ఇవ్వొద్దని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతను అవగామన కల్పించేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సరస్వతి, పద్మ, తిరుమల, రోహిణి,లలితా, సావిత్రి పాల్గొన్నారు.



వీటీ అగ్రహారం బీసీ కాలనీలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న సీడీపీవో, తదితరులు

15వ వార్డులో...

రింగురోడ్డు:మున్సిపాలిటీలోని 15వ వార్డులోని దాసన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ ప్రసాదుల కనకమహాలక్ష్మి పాల్గొని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన కల్పించాలని కౌన్సిలర్ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, సీఈపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్ మణికేశరి, రాధికా సుభాషిణి పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి

విజయనగరం క్రైం:వీటిఅగ్రహారం పారిశ్రామికవాడలో గురువారం ఎక్సైజ్ సర్కిల్ వన్ ఎస్ఐ మన్మధరావు, సిబ్బందితో కలిసి బెల్టుషాపుపై దాడి చేశారు. 9మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిర్వాహకుడు రొంగలి నారాయణరావును అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఎస్ఐ పి.రాజగోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మన్మధరావు మాట్లాడుతూ సర్కిల్ రిధిలో ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేసిన లైసెన్స్‌డ్ మద్యం షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నారాయణరావుపై కేసు నమోదు చేశామన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఏజెంట్ భైరవ
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతక మణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

రైల్వేస్టేషన్‌లో కార్డెన్‌సెర్చ్

● విస్తృతంగా తనిఖీలు చేసిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది
● నిఘా మరింత పటిష్టం: సీఐ దాశరథి



విజయనగరం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

విజయనగరం క్రైం: విజయనగరం రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు ఆదేశాల మేరకు సీఐ దాశరథి, ఎస్ఐ చెల్లూరి శ్రీనివాసరావులు సిబ్బంది, డాగ్‌స్క్వాడ్‌తో ప్లాట్‌ఫారాలు, పార్సిల్ కార్యాలయాలు, వెయిటింగ్ హాల్, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఒకపక్క మావోయిస్టుల వారోత్సవాలు, మరో పక్క వివిధ ప్రాంతాలకు నిషేదిత మత్తుపదార్థాల రవాణా అవుతున్న దృష్ట్యా పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ దాశరథి మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో నిఘా పటిష్టం చేస్తున్నామని తెలిపారు. రైళ్లలోనూ ప్రత్యేక సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, మత్తు పదార్థాలను రవాణా చేసినా తక్షణమే 94906 17089 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ, ఆర్పీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభ

రామభద్రపురం: గతేడాది నిర్వహించిన ప్రజాసాధికారిత సర్వేలో వచ్చిన గృహ నిర్మాణాల లబ్ధిదారుల దరఖాస్తులను గ్రామసభ ద్వారా పరిశీలించి, ఆమోదించనున్నట్టు తహసీల్దార్ రత్నకుమార్ తెలిపారు. గురువారం సోంపురం, పాతరేగ, మిర్తివలసల్లో అధికారుల బృందం లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికలో అర్హులను గుర్తించడానికి త్రిసభ్య కమిటీ సూచనలు, సలహాలు పాటించారు. పారదర్శకంగా అర్హులను గుర్తించి, ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామని ఏఈ పలగర అప్పయ్య తెలిపారు.

ఆక్రమణల పర్వం!

● కోటి చెరువుపై అక్రమార్కుల కన్ను ● చోద్యం చూస్తున్న అధికారులు



చెరువులో వెలసిన షెడ్‌లు

(బొబ్బిలి)

బొబ్బిలి ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు పూర్వం బొబ్బిలి రాజ వంశీయులు తవ్వించిన సుమారు 30 ఎకరాల విస్తీర్ణం గల కోటి చెరువు ఆక్రమాలకు గురవుతుంది. ఈ చెరువు కింద వందలాది ఎకరాలు ఆయకట్టు ఉంది. పట్టణానికి నడిబొడ్డున ఈ చెరువు ఉండడంతో రియర్ వ్యాపారుల చూపు పడింది. గతంలో కొంతమంది చెరువును ఆక్రమించి, అప్పుడు ఉన్న రెవెన్యూ అధికారులకు కొంత మొత్తం చెల్లించి, తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్‌లు తమ పేరిన చేయించుకుని, కోట్లాది రూపాయలకు స్థలాలను విక్రయించుకున్నారు. ఇప్పుడు నిర్భయంగా రాజా కళాశాల వెనుక భాగంలో ఈ చెరువును ఆక్రమించుకోవడం మరలా మొదలుపెట్టారు. ఇప్పటికే చెరువు గర్భంలో రక్షణ గోడ ఏర్పాటు చేసి, గ్రావెల్‌తో చదును చేసి, చెరువును తాత్కాలికంగా ఆక్రమించారు. మరి కొద్ది దూరంలో చెరువు గర్భంలో రేకు షెడ్‌లు కూడా నిర్మించి, నివాసం ఉంటున్నారు. తరువాత కాలంలో ఈ రేకు షెడ్‌లు తొలగించి, స్థలాలను విక్రయించడమే వీరి ఆలోచన. అందులో భాగంగానే ముందస్తుగా చెరువు గర్భాన్ని చదును చేసి, ఆక్రమణలు చేపడుతున్నారు. దీనిపై స్పందించాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మీనమేషాలు లెక్కించడంతో ఆక్రమణదారులు ఎదురు లేనివిధంగా రెచ్చిపోతున్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న చెరువులను ఆక్రమణదారుల నుంచి కాపాడి, రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించాలని ఆయకట్టు దారులు కోరుతున్నారు.



చెరువు గర్భంలో చదును చేసి గోడ నిర్మిస్తున్న దృశ్యం



పశువులకు వైద్యం చేస్తున్న జేడీ సింహాచలం

పశువైద్య శిబిరం ఏర్పాటు

రామభద్రపురం: మూగజీవాల వరుస మరణాలతో భయకంపితులవుతున్న రొంపల్లి గ్రామంలో 10 రోజుల పాటు 24 గంటలు వైద్యసేవలు అందేలా పశువైద్య శిబిరం చేసినట్టు పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ వై.సింహాచలం తెలిపారు. గురువారం ఆయన వైద్య బృందంతో కలిసి గ్రామంలో పర్యటించి, వ్యాధుల ప్రబలడానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆందోళన పడవద్దని, వ్యాధుల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే మూడు ఎద్దులు, నాలుగు ఆవులు మరణించాయని సర్పంచ్ రాధిక జేడీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ డాక్టర్ ఎంవీఏ నర్సింహులు, పశువ్యాధి నిర్ధారణ నిపుణుడు డాక్టర్ జానకీరాం, ల్యాబ్ అసిస్టెంట్ కిశోర్, పశువైద్యాధికారులు చింతాడ ధీనకుమార్, ధర్మారావు, సతీష్ పాల్గొన్నారు.

ఒక టీకాతో వ్యాధుల నిర్మూలన

బొబ్బిలి: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నారాయణప్పవలస ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం జేసీ రాజు తెలిపారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు పిరిడి ఎంపీహెచ్‌ఏ పి.గౌరీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జేసీ రాజు మాట్లాడుతూ, తట్టు ప్రాణాంతక వ్యాధి అని, దీని ద్వారా చిన్నారులు న్యుమెనియా, విరేచనాలు, మెదడు వాపు వంటి వ్యాధులకు గురవుతున్నారు. ఎంపీహెచ్‌ఏ గౌరీ మాట్లాడుతూ, మీజిల్స్‌ను తరిమికొట్టాలని, రుబెల్లాను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రమణమ్మ, రాజు, మురళి, సూర్యనారాయణ, శివున్నాయుడు, ఆశా వర్కర్లు జయలక్ష్మి, లలితలు పాల్గొన్నారు.

తెర్లాం: నందిగాం జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో జె.త్రినాథరావు ఎంఆర్ వ్యాక్సిన్‌పై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎం.సింహాచలం, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డలకు శ్రేష్ఠం

బాడంగి: తల్లిపాలు బిడ్డలకు ఎంతో మేలు చేస్తాయని ఐసీడీఎస్ సీడీపీవో కె.విజయకుమారి తెలిపారు. గురువారం బాడంగిలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డుపై ర్యాలీ చేపట్టి, సీడీపీవో మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టిస్తే, రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు బాలామణి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బొబ్బిలి: పట్టణంలోని ఎన్‌ఆర్‌ఐ కుటుంబం నేరేళ్ల విశ్వేశ్వరరావు తమ మనువల పేరున లచ్చయ్యపేట ఎయిమ్స్ ఫర్‌సేవా అనాథ ఆశ్రయంలో చదువుతున్న అనాథ విద్యార్థులకు గురువారం పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా తమ మనువరాళ్ల పేరున అనాథ విద్యార్థులకు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, స్నేహ, సాత్విక్, పాల్గొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

తెర్లాం: ఎంఆర్ అగ్రహారం ఎంపీ పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహాన్ని గురువారం ఎంఈవో త్రినాథరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి శుక్లం, భరదరాం, సరస్వతి నమస్తుభ్యం అన్న శ్లోకాలను పటించాలని, విద్యలేనిదే మనుగడ సాధించలేమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలి

బొబ్బిలి రూరల్: భూ సంబంధమైన రెవెన్యూ సమస్యలు గ్రామాల్లో పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కె.సూర్యనారాయణ రైతులకు తెలిపారు. మెట్టవలసలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయాల్లో అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లో ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. 1బీ, ఆడంగల్, పాసు పుస్తకాల తప్పులు సవరిస్తామని, వారసత్వపు హక్కు పొందేందుకు దరఖాస్తులు చేయాలన్నారు. ఒకరి పేరున ఉన్న భూమి మరొక పేరున మార్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పువ్వల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: గజరాయనివలస గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సుకు 18 దరఖాస్తులు అందినట్టు తహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహిస్తున్నామని, భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో ఆర్‌ఐ చంద్రశేఖర్, సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వో అప్పలనాయుడు, సర్పంచ్ మూడడ్ల లక్ష్మి, ఎంపీటీసీ సావిత్రమ్మ పాల్గొన్నారు.

తెర్లాం: తహసీల్దార్ కె.సుభాష్‌బాబు అధ్యక్షతన రాజాం, పెరుమాళి గ్రామాల్లో గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాంలో 6, పెరుమాళిలో 10 వినతులు వచ్చాయి. వచ్చిన వినతుల్లో పట్టాదారు పాసుపుస్తకాలు, ఇళ్ల పట్టాలు, ఆడంగల్ వంటి పలు భూ సమస్యలపై వినతులు రాగా, కొన్ని అక్కడకక్కడే పరిష్కరించారు. సర్వే నెంబర్‌లో ఉన్న భూ సమస్యలను సర్వేయర్‌లకు పంపించారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ బి.సంతోషికుమారి, సర్వేయర్ పోలిపల్లి, వీఆర్వోలు గాంధీ, పాపారావు, రైతులు పాల్గొన్నారు.



పెరుమాళిలో వినతులు ఇస్తున్న రైతులు

వృద్ధుల సౌకర్యాలపై అవగాహన

బాడంగి: వృద్ధులకు చట్టపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలపై, పథకాలపై సీఐ గోవిందరావు పోలీసు స్టేషన్ ఆవరణలో గురువారం అవగాహన సదస్సు కల్పించారు. బస్సులు, రైళ్లలో వృద్ధులకు ప్రత్యేకమైన రాయితీ ఉందని, వృద్ధుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నట్టు తెలిపారు. వృద్ధులను వారి పిల్లలు చిన్నచూపు చూసి, వారికి పోషన పెట్టని యెడలా ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చే పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు.

రామభద్రపురం: వృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌ఐ డీడీ నాయుడు తెలిపారు. గురువారం పోలీసు స్టేషన్ ఆవరణలో మండలంలో ఉన్న వృద్ధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం వృద్ధుల హక్కులపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ శ్రీనివాస్, సీనియర్ సిటీజన్‌లు సూర్యనారాయణ, అప్పలస్వామి, రామస్వామి, ఎరకమ్మ, బంగారమ్మ పాల్గొన్నారు.



రామభద్రపురంలో పుస్తకాలు అందజేస్తున్న ఎస్‌ఐ నాయుడు

బొబ్బిలి యుద్ధంపై డాక్యుమెంటరీగా తీస్తా

● యువత సృజనత్మానత అభినందనీయం ● మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన

బొబ్బిలి: బొబ్బిలి యుద్ధ చరిత్రను, నాటి తన పూర్వీకుల రాజ పాలనపై డాక్యుమెంటరీ చిత్రాన్ని తీసేందుకు సిద్ధంగా ఉన్నామని బొబ్బిలి యువరాజ, మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన తెలిపారు. గురువారం గొల్లపల్లి దాడితల్లి, పాత బొబ్బిలి సరేపోలమ్మ గ్రామ దేవతల పండుగలకు సంబంధించి అమ్మవారి చరిత్ర డాక్యుమెంటరీ చిత్రాన్ని బొబ్బిలి లక్ష్మి థియేటర్‌లో గురువారం సాయంత్రం బేబినాయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి చరిత్రకు సంబంధించిన డాక్యుమెంటరీ ఆకట్టుకుందని, ఇదే తరహాలో బొబ్బిలి యుద్ధ చరిత్ర డాక్యుమెంటరీగా తీయాలని కోరుతున్నామన్నారు. దీనికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని, ఇలాంటి చారిత్రాత్మక డాక్యుమెంటరీలు మరిన్ని రావాలని ఆయన కోరారు. యువతలోని సృజనాత్మకతను బయటకు తెచ్చే ఇలాంటి ప్రయత్నాలు అభినందనీయమన్నారు. అనంతరం డాక్యుమెంటరీ రూపకర్త ఎంవీ సోమేశ్వరరావు, నిర్మాణ గంటి గోపాలకృష్ణశర్మ, సుందరాజన్, వంశీకృష్ణ, సందీప్, గంటి కార్తీక్, గణేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తెంటు లక్ష్మునాయుడు, వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి చరిత్ర సీడీని ఆవిష్కరిస్తున్న బేబినాయన, తదితరులు

గ్యాస్ సమాచారం

గత నెల 2న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 3న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- నక్షత్రం
శ్రీవాసవి	- నిన్ను కోరి
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- డర్టీ ప్రేమ
శ్రీలక్ష్మి	- నేనే రాజు మంత్రి



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్ఐ

క్రీడల్లో నైపుణ్యం చాటాలి

సాలూరు రూరల్: యువత క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సా లూరు రూరల్ ఎస్.ఐ బి. గణేష్ పిలుపునిచ్చారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో గ్రామీణ యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత కేవలం క్రికెట్‌కే కాకుండా అన్ని క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేయరాదన్నారు. పోలీసు సిబ్బంది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో పసలపాడు

● ఐదురోజులుగా నిలిచిన విద్యుత్ సరఫరా ● పట్టించుకోని అధికారులు

పాచిపెంట: మండలంలోని పసలపాడు గిరిజన గ్రామంలో ఐదురోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారం నెలకొంది. అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. రాత్రివేళల్లో విషసర్పాలు సంచరించడంతో భయాందోళన చెందుతున్నారు. జాతీయ రహదారికి కిలోమీటర్ దూరంలో ఉన్న ఈగ్రామాన్ని అధికారులు పట్టించుకోకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.



పసలపాడు గ్రామం

వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వృద్ధులకు చెక్కులు, చేతికర్రలు అందిస్తున్న చైర్‌పర్సన్, ఏడీ

సాలూరు: వృద్ధుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. బుధవారం తన చాంబర్‌లో వృద్ధులకు చేతికర్రలు, కళ్లద్దాలకు ఆర్థికసాయాన్ని జిల్లా వికలాంగ, వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వారసత్వ సంపదయిన వృద్ధులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను వృద్ధుల ద్వారా పిల్లలు నేర్చుకోవాలన్నా రు. సెల్‌ఫోన్, టీవీలు వచ్చి పిల్లలు, పెద్దల మధ్య దూరం పెరిగిందన్నారు. వృద్ధుల ద్వారా పిల్లలకు నైతిక విలువలు అలవరడాయని తెలిపారు. అనంతరం వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గంటా వెంకటరాజు, జె. సీతారాం మాట్లాడుతూ వృద్ధులకు చేతికర్ర లు, కళ్లద్దాలు అందించాలని కోరిన వెంటనే మంజూరు చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సదరం సర్టిఫికేట్స్ మంజూరు కాక దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని ఏడీ సత్యనారాయణకు తెలిపారు.కార్యక్రమంలో పదిమంది వృద్ధులకు చేతికర్రలు, మరో పదిమందికి కళ్లద్దాల కొనుగోలుకు డబ్బు చెక్కురూపంలో ఆమె అందించారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రీస్కూల్ విద్య: ఎమ్మెల్సీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

సాలూరు: కార్పొరేట్‌కు దీ టుగా పిల్లలకు ప్రీ స్కూల్ ద్వారా ప్రభుత్వం వి ద్యను అందిస్తోందని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం స్థానిక 21, 22 వార్డులలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ చంద్రన్న ప్రీస్కూల్‌ను ఎ మ్మెల్సీ, వైస్‌ఛైర్మన్ కాకి రంగ ప్రారంభించారు. అనంతరం ఎ మ్మెల్సీ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమంలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందించేందుకు ప్రీ స్కూల్ ఏర్పాటు చేశారన్నారు. అనంతరం పిల్లలకు ప్రభుత్వ పుస్తకాలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ అల్లు అప్పయ్యమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ వివాదాలు పరిష్కారం



మాట్లాడుతున్న తహసీల్దార్

సాలూరు రూరల్: భూ సమస్యలు తమ దృష్టికి తెచ్చి ప రిష్కరించుకోవాలని తహసీల్దార్ పి. జనార్దనరావు పిలుపునిచ్చారు. గురువారం పారన్నవలసలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో భూ వివాదాలకు సంబంధించి పోలీకేసు, పే ర్లుమార్పులు, సరిహద్దుల గుర్తింపు తదితర సమస్యలను పరిష్కారానికి ఈ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా 21 వినతులను స్వీకరించారు. మ్యుటేషన్ కేసులు మూడు, అడంగళ్ల దిద్దుబాటు 11, మిస్సింగ్ నెంబర్లు నాలుగు, డిజిటల్ సంతకం పెండింగ్ రెండు, మరో నాలుగు వినతులు వచ్చాయి. ఆర్ఐ గణేష్ రెడ్డి, పంచాయతీ జన్మభూమి కమిటీ సభ్యుడు చొక్కాపు త్రినాధరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లక్ష్య సాధన అవసరం

● ఏటీడబ్ల్యువో విద్యారాణి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఏటీడబ్ల్యువో విద్యారాణి

సాలూరు రూరల్: విద్యార్థులకు లక్ష్యసాధనే ప్రధాన ధ్యేయంగా చదవాలని సాలూరు ఏటీడబ్ల్యువో కె. విద్యారాణి అన్నారు. గురువారం తోణాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇన్‌చార్జి హెచ్ఎం బెల్లాన శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు పది పాయింట్లు సాధించేలా చదవాలన్నారు. ఇప్పటినుంచే సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. హెచ్ఎం రామమూర్తి మాట్లాడుతూ గణితం, ఇంగ్లీషు, ఫిజిక్స్‌ల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ మూడు అంశాలపై ఈ నెల ఎనిమిదో తేదీ వరకు విద్యార్థులకు ప్రాథమిక భావనలపై అవగాహన కల్పిస్తామన్నారు. పరీక్షకు ఏ విధంగా సన్నద్ధం కావాలో తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సం దర్భంగా మెటీరియల్‌ను ఏటీడబ్ల్యువో విద్యార్థులకు పంపిణీ చేశారు. నాగభూషణరావు, తోణాం పాఠశాల సిబ్బంది, ఆర్పీలు రామగోవింద, రామకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు ప్రలోభాలు తగదు

● ఎమ్మెల్యే రాజన్నదొర



వైసీపీలో చేరిన వారిని స్వాగతిస్తున్న ఎమ్మెల్యే

సాలూరు: వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రలోభపెట్టి టీడీపీ నేతలు కండువాలు కప్పుతున్నారని ఎమ్మెల్యే రాజన్నదొర విమర్శించారు. పదిరోజుల కిందట టీడీపీలో చేరిన పాంచాలికి చెందిన వైసీపీ నేత గూడేపు యుగంధర్ మళ్లీ వైసీపీ చేరటంతో ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాంచాలి, కురుకుట్టి, పాచిపెంటలో పింఛన్లు, ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు కావాలంటే టీడీపీలోకి రావాలని వైసీపీ నేతలు, కార్యకర్తలను ప్రలోభపెట్టి టీడీపీలోకి చేర్చుకున్నారన్నారు. టీడీపీలో ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరు కోసం ప్రజలను మభ్యపెట్టి టీడీపీ కండువాలు వేసి ఫొటోలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇలా వెళ్లిన నేతలంతా వైసీపీలోకి మళ్లీ వస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నపుడు కురుకుట్టి, పాంచాలికి ఎమ్మెల్యేగా భంజ్‌దేవ్ చేసిన అభివృద్ధిని చూపాలన్నారు. తాను చేసిన అభివృద్ధిని టీడీపీ నేతలు చేసినట్లుగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎస్. అప్పలనాయుడు, జి. ముత్యాలునాయుడు, కొండలరావు, పెద్దిబాబు, దండి శ్రీను పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం



మక్కువలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వెంకటభైరిపురం, (సాలూరు రూరల్): తల్లి పాలు బిడ్డకు అ మృతంతో స మానమని మక్కువ ఎంపీడీవో ఎస్. రామారావు అన్నారు. గురువారం మక్కువ మండలం వెంకట భైరిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ డి. దేవకీ పరమహంస అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పాచిపెంట ఐసీడీఎస్ సీడీపీవో డి. ఉమాభారతి మాట్లాడుతూ బిడ్డకు పాలివ్వాల్సిన అవశ్యకతను వివరించారు. పీహెచ్ఈవో మురళి, హెచ్ఎం సూర్యకుమారి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సింహాచలం, ధనలక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.మక్కువలో తల్లి పాలవారోత్సవాల ర్యాలీని ఎంపీడీవో ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు మండలం శివరాంపురంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని సర్పంచ్ గండి మరియదాస్ ప్రారంభించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

పాచిపెంట: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలో గల మంచాడవలస, చెరుకుపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

విద్యుత్ సమస్యలపై ఫోన్ చేయండి

సాలూరు: పట్టణంలో విద్యుత్ అంతరాయ సమస్య వస్తే వెంటనే తమ సిబ్బందికి ఫోన్ చేయాలని ట్రాన్స్‌కో ఏఈ బి. పెద్దినాయుడు గురువారం కోరారు. పట్టణంలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం తలెత్తితే.. ఫోన్: 94931 78211, 08964 242243 నెంబర్లకు చేయాలన్నారు. అలాగే బోసుబొమ్మ జం క్షన్ నుంచి వెలమపేట వైపు సమస్య వస్తే 9493178213, దండిగాం రోడ్డు నుంచి బంగారమ్మపేట వరకు సమస్య ఉంటే 9493178212, 97011 30225 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిప్పులు వచ్చినా, వైర్లు తెగిపడినా, తక్షణమే పైన తెలిపిన నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎస్ఐ

పాచిపెంట: వృద్ధులకు చట్టాలపై అవగాహన అవసరమని స్థానిక ఎస్ఐ సన్యాసినాయుడు తెలిపారు. గురువారం స్థానిక పోలీసుస్టేషన్ వద్ద వృద్ధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు సంఘంలో గౌరవం కలిగేలా చర్యలు చేపడతామన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. పోలీసు సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

గ్యాస్ బుక్ చేసుకున్న శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల27న సాలూరు పట్టణం, పాంచాలి, మోసూరు, గురివినాయుడుపేట, మాతుమూరు వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్...	నిన్నుకోరి

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	42-00
టమోటా(హైబ్రిడ్)	40-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	17-00
కాకర కాయలు	23-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	28-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	11-00
బంగాళదుంపలు	13-00
అల్లం	55-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,300-00
22 క్యారెట్లు	27,400-00
వెండి కిలో	39,900-00

ఆసుపత్రుల సమాచారం

జిల్లా కేంద్రాసుపత్రి	08922-272400
ఘోషాసుపత్రి	08922-223206
ఇఎస్ఐ ఆసుపత్రి	08922-274001
మిమ్స్ ఆసుపత్రి	08922-244390
తిరుమల నర్సింగ్ హోమ్	08922-225850
జ్యోతి నర్సింగ్ హోమ్	08922-225102
కె.శ్రీనివాస్ కంటి ఆసుపత్రి	08922-223637
వికాస్ ఆసుపత్రి	08922-232626
జ్యోతి నర్సింగ్ హోం	08922-225102
జయశ్రీ నర్సింగ్ హోం	08922-277184
వాత్సల్య ఆసుపత్రి	08922-227131
పుష్పగిరి కంటి ఆసుపత్రి	08922-235049
శ్రీనివాసా ట్రామో క్లినిక్	9704013685
ఇండియన్ డెంటల్ క్లినిక్	8885215765
గోరంట్ల దంత వైద్యశాల	9440193330
కృష్ణా నర్సింగ్ హోం	9666277608
పద్మజ ఆసుపత్రి	9346791123
సాయి ఎముకల ఆసుపత్రి	9440193650

పోలీసు అధికారులు

వన్‌టౌన్ సీఐ	9440795914
టూటౌన్ సీఐ	9440795923
విజయనగరంరూరల్ సీఐ	9440795937
వన్‌టౌన్ ఎస్ఐ-1	9440795921
వన్‌టౌన్ ఎస్ఐ-2	9885860461
టూటౌన్ ఎస్ఐ-1	9440795916
టూటౌన్ ఎస్ఐ-2	9989869420
రూరల్ ఎస్ఐ	9440795917
ట్రాఫిక్ ఎస్ఐ	9440904737
ట్రాఫిక్ ఎస్ఐ	9491404508
ట్రాఫిక్ ఎస్ఐ	7386988155
ఉమెన్ పీఎస్ ఎస్ఐ	9642998834

బెల్టుషాపులపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి

విజయనగరం క్రైం:కొత్తవలస మండలంలో పలుగ్రామాల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ లోకేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన నక్కా అమ్మతల్లినాయుడు బెల్టుషాపు నుంచి పది మద్యం సీసాలు, రామలింగాపురంలోని ముక్కా అప్పారావు నుంచి పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

భయం గుప్పిట్లో...

● శిథిలావస్థకు చేరిన జొన్నవలస వసతిగృహం ● ఆందోళనలో విద్యార్థులు



పెచ్చులూడిన భవనం శ్లాబ్

విజయనగరం రూరల్: మండలంలోని జొన్నవలసలోని బీసీసంక్షేమ వసతి గృహం భవనం శిథిలావస్థకు చేరి.. కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో అనుక్షణం విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్ల దీస్తున్నారు. భవనం యావత్తూ గోడలు బీటలు వారి, పెచ్చులు ఊడి భయం గొల్పుతున్నాయి. వసతి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు సైతం అధ్వా నంగా ఉన్నాయి. తలుపులు విరిగి, నీటి వసతిలేని పరిస్థితులు దాపురించాయి. విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి నెల కొంది. ఇక్కడి సమస్యలను సంబంధిత మేట్రిన్‌కు చెప్పినా.. ఎలాంటి చర్యల్లేవని విద్యార్థులు అంటున్నారు. విద్యార్థులు ఇక్కడ ఉండేందుకు సైతం ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి వసతిగృహానికి మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.





వినియోగంలో లేని మరుగుదొడ్లు, పెచ్చులూడిన పిల్లర్ దిగువ భాగం

ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయండి

● మంత్రి లోకేష్ మాటలు హాస్యాస్పదం ● జగన్‌పై తప్పుడు ప్రచారాలు
● వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్నశ్రీను



విలేఖరులతో మాట్లాడుతున్న వైసీపీ నేతలు

దాసన్నపేట: ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారని బహిరంగంగా వివరించాలని వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా 140 స్థానాలు వస్తాయని లోకేష్ మాటలు హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గురువారం సత్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై లోకేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు జిల్లా వైసీపీ ఖండిస్తున్నదన్నారు. వైసీపీకి వచ్చే ప్రజాదరణను ఓర్వలేక ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. నంద్యాల పర్యటనలో ఆయనను ఉద్యోగాల కల్పనపై యువకులు ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకుండా చిత్తగించారని తెలిపారు. జగన్‌పై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. జిల్లాలో ఆరుగురు శాసనసభ్యులు ఆ పార్టీ నుంచి గెలిస్తే, అందులో ఒకే మహిళను మంత్రి పదవి నుంచి తొలగించి వైసీపీ ఎమ్మెల్యేకు మంత్రి పదవి కట్టబెట్టిన విషయం ఆయన మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించినా బొబ్బిలి ఎమ్మెల్యే స్థానానికి ఎన్నిక నిర్వహిస్తే, టీడీపీ బలమేమిటో తేలిపోతుందని అన్నారు. జిల్లాలో లోకేష్‌కు చెందిన డీఆర్‌డీఏ, పంచాయితీ, జడ్పీ, డ్వామా వంటి సంస్థలకు జిల్లా అధికారులు లేక ఇన్‌చార్జీ పాలనలో ఉన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. సమావేశంలో డీసీసీబీ వైఎస్ చైర్మన్ చనుమల్లు వెంకటరమణ, వైసీపీ జిల్లా నేతలు పిళ్లా విజయ్‌కుమార్, ఎం శ్రీనివాసరావు, అలజంగి జోగారావు, కోట్ల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయండి

దాసన్నపేట: పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం అవలంబిస్తోందని, వాటిని కార్యకర్తలకు ప్రజల్లోకి తీసుకోవాలన్నారు. టీడీపీ తెర్లాం మండల అధ్యక్షుడిగా నర్సుపల్లి బాబ్జీరావును, మండల యువజనవిభాగం అధ్యక్షుడిగా ఎస్.సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నర్సుపల్లి ఉమాలక్ష్మి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆమోదం నిమిత్తం పంపించామన్నారు.

శ్మశానం కేటాయించండి

లక్కవరపుకోట: మండలంలోని ఎస్సీలకు శ్మశానాలు కేటాయించలేని స్థితిలో పాలకులు, అధికారులు ఉన్నారని మాల మహానాడు రాష్ట్రకార్యదర్శి లోగిశ రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సీతారాంపురం ఎస్సీకాలనీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాను అరికట్టండి

●ఎస్పీకి వినతిపత్రమిచ్చిన గో సంరక్షణ సంఘ ప్రతినిధులు



ఎస్పీకి వినతిపత్రమిస్తున్న సంఘ ప్రతినిధులు

దాసన్నపేట: జిల్లాలోని సంతల నుంచి పశువులు అక్రమంగా రవాణా అవుతున్నదని, దీన్ని అరికట్టాలని గోవులు, జంతువుల సంరక్షణ సంఘం జిల్లా ప్రతినిధులు కోరారు. గురువారం ఎస్పీ పాలరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు సూర్యారామ్, సోంబాబులు మాట్లాడుతూ, జిల్లాలో అక్రమంగా రవాణా అవుతున్న పశువులను అరికట్టడంలో తాము కృషి చేస్తున్నామని అన్నారు. పోలీసుల సహకారంతో కబేళాల నిర్వహణ అరికట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని అలమండ, పెదమానాపురం సంతల నుంచి అతిక్రూరంగా తాళ్లతో కట్టి గోవులను హింసిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కంటెయినర్లలో కుక్కి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ, ఇప్పటికే పశువుల అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఎస్పీని కలిసిన వారిలో సంఘ ప్రతినిధులు బంగార్రాజు, తెరుపల్లి శ్రీనివాసరావు, బి శాంతి, శివప్రసాద్, సూర్యారావు, ఎర్రంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

మంగళపాలెం(కొత్తవలస రూరల్): మండలంలోని మంగళపాలెంనకు చెందిన శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం బెంగళూరు, కోరమండల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సెంట్రల్ ఎక్సైజ్ ఇంటిల్‌జెన్స్, ఐఆర్‌ఎస్ అధికారిణి బి.సుమిధాదేవి చేతులమీదుగా 12మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేసినట్లు ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల్లో దివ్యాంగులకు విశేష సేవలందిస్తున్న ట్రస్టుసభ్యులను అభినందించారన్నారు.

అప్రోచ్‌రోడ్డుకు స్థల పరిశీలన

దత్తి(కొత్తవలస రూరల్): మండలంలోని అప్పన్నపాలెం శివారు దత్తి గ్రామసమీపంలో ఏర్పాటుచేయనున్న కొత్తవలస ఇన్‌ఫ్రావెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ అభ్యర్థన మేరకు 100 అడుగుల అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఆర్‌డీఓ ఎస్.శ్రీనివాసమూర్తి గురువారం క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేశారు. రహదారి ఏర్పాటులో రైతులు, గ్రామస్థుల అభ్యంతరాలపై స్థానిక తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావును వివరాలడిగి తెలుసుకున్నారు. అనంతరం రెల్లి రెవిన్యూ పరిధిలోగల గిరిజన వర్సిటీ ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా అందజేసేందుకు సిద్ధం చేస్తున్న ఇళ్ళ స్థలాలు, వ్యవసాయసాగుకు 170ఎకరాల భూసేకరణ, జంగిల్ క్లియరెన్స్ పనులను ఆర్‌డీఓ పరిశీలించారు. పూర్తి నివేదికను త్వరితగతిన ఉన్నతాధికారులకు పంపాలంటూ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్వేయర్ గాంధీ, ఆర్ఐ తిరుపతిరావు తదితరులున్నారు.

చెట్ల నరికివేతపై గ్రామస్థుల ఆగ్రహం

అప్పన్నదొరపాలెం(కొత్తవలస రూరల్): మండలంలోని అప్పన్నదొరపాలెం-జోడుమెరక గ్రామ రహదారి పక్కన ఉన్న నీడనిచ్చే పచ్చని చెట్లను అగంతకులు నరికివేయడంపై గ్రామస్థులు ఉగ్గిన అమ్మతల్లి, నర్సింగరావు బండ పైడిరాజు, సుంకర దేముడు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా మొక్కలు నాటాలంటూ ప్రకటిస్తే ఇలా ఆర్‌అండ్‌బి రహదారిలో ఉన్న చెట్లను అక్రమంగా నరికివేయడం ఎంతవరకూ సమంజసమంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

గుర్ల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్టు గుర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి చండీప్రియ తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల చిన్నారులకు ఎంఆర్ టీకా వేస్తున్నామని, ఇప్పటికే వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తం చేశామన్నారు. వర్షాలు పడి కొత్త నీరు చేరితే ప్రజలకు జ్వరాలు, విరోచనాలు, వాంతులు వచ్చే ప్రమాదం ఉందని, ముఖ్యంగా చిన్నపిల్లలు, విద్యార్థులు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాంసాహారాలకు దూరంగా ఉండాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. మురికి కాలువల్లో బ్లీచింగ్, తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ చేయిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

సాగు భూములకు ఆన్‌లైన్ తప్పనిసరి

చీపురుపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆర్ఆర్ఎల్ ప్రసాద్ పాత్రో కోరారు. గురువారం పర్లలో రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల రెవెన్యూ పరమైన సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు సదస్సులు దోహదపడతాయని తెలిపారు. సమస్యలను సాధ్యమైనంత వరకు తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సదస్సులకు హాజరు కాకుండా కార్యాలయానికి రావడం వల్ల కాలం వృథా అవుతందన్న విషయాన్ని గుర్తించాలని రైతులకు సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై రైతుల నుంచి మొత్తం 25 దరఖాస్తులు రాగా, వాటిలో 16 మంది మ్యూటేషన్ కోసం, మరో 9 మంది అడంగల్ కోసం వచ్చాయి. అలాగే గచ్చలవలసలో ఉప తహసీల్దార్ ఎన్‌వీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహంతి అప్పలనాయుడు, సర్వేయరు మరిపి సత్యన్నారాయణ, వీఆర్వో, రైతులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా, చిననడిపల్లి, విశ్వనాథపురంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ పాత్రో తెలిపారు.

గుర్ల: రైతులు తమ భూములను ఆన్‌లైన్ చేయించుకోవాలని తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి కోరారు. గురువారం జమ్ముపేట గ్రామంలో రైతుల వద్దకు రెవెన్యూ సేవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏ రైతు భూ సమస్యతో బాధ పడకూడదని, వారి వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కురిమినెల్లి బంగారునాయుడు, వెంకునాయుడు, గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పర్ల గ్రామంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పాత్రో


చెక్‌డ్యాంకు కొలతలు వేస్తున్న అధికారులు

వివిధ నిర్మాణాల పరిశీలన

మెరకముడిదాం: మండలంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన వివిధ నిర్మాణాలను గురువారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనువాసరావు, లక్ష్మి పరిశీలించారు. చినబంటుపల్లి పంచాయతీ పతివాడపేట, కొర్లాం గ్రామంలో నిర్మించిన గ్రావెల్ రోడ్లు, రామాయ్యవలస గ్రామంలో నిర్మించిన చెక్‌డ్యాంలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఈసీలు శ్రీనువాస్, జోగారావు, టీఏ స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్సాహంలో కేడర్

గుర్ల: మండలంలో వైపీపీ నూతనోత్సాహం వచ్చిందని ఆ పార్టీ నాయకులు శీర అప్పలనాయుడు, బెల్లాన బంగారునాయుడు, పొట్నూరు మధుసూదనరావు, తోట తిరుపతిరావు, సంచాన శ్రీను, జమ్ము సోమునాయుడులు తెలిపారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడారు. బుధవారం నిర్వహించిన వైసీపీ మండల ప్లీనరీ విజయవంతం అయిందని, పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం పలికారు. ఈసారి మండలాన్ని వైసీపీ కైవశం చేసుకుంటుందని, ఇప్పటికే టీడీపీ నాయకుల్లో దడ మొదలైంది అన్నారు.

తట్టు, రుబెల్లా టీకా తప్పనిసరి

గరివిడి: 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు తప్పనిసరిగా తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలని గరివిడి పీహెచ్‌సీ వైద్యాధికారి పి.జగదీశ్వరరావు కోరారు. గురువారం పాతగరివిడి, కొండపాలెం, కోడూరు తదితర పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవి అని, ప్రభుత్వం ఉచితంగా వేస్తున్న టీకాలు వేయించాలన్నారు.

క్రీడా స్థలాన్ని పరిశీలించిన ఏపీడీ

మెరకముడిదాం: మెరకముడిదాం గ్రామంలో జడ్పీ పాఠశాల క్రీడా స్థలం నిర్మాణ పనులను గురువారం ఉపాధి ఏపీడీ మురళీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి నుంచి రూ.3.75 లక్షలతో క్రీడా స్థలం నిర్మిస్తున్నామని, ఇప్పటికే గ్రావెల్ పనులు పూర్తికావచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ కె.శేఖర్, హెచ్‌ఎం ఎం.శివున్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

చీపురుపల్లి రూరల్: పేరిపిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన మీసాల అప్పలనాయుడుకు గురువారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలకల శాంతమ్మ, ఎంపీటీసీ మోపాడ తేజేశ్వరరావు, హెచ్‌ఎం మీసాల అప్పలనాయుడు, ఉపాధ్యాయులు ఎం.గణేష్‌నాయుడు, కె.సత్యవతి, ఎస్‌వై రాము తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్‌ఎం, సర్పంచ్‌లు

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు

చీపురుపల్లి: తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని గొల్లవీధికి సమీపంలో సుమారు రూ.7.39 లక్షల వ్యయంతో నిర్మించనున్న సాలీడ్ వెల్త్ ప్రాసెసింగ్ యూనిట్ పనులు ఆయన ప్రారంభించి, మాట్లాడారు. రెండేళ్ల క్రితమే మోడల్ డంపింగ్ యార్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్టు తెలిపారు. గ్రామాల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే చంద్రన్న బాట కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో రోడ్లు నిర్మాణాలు పూర్తి చేశామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమేష్, ఉపాధి ఏపీవో రామారావు, చీపురుపల్లి ఈవో డి.శ్రీనువాసరావు, వార్డు సభ్యులు గవిడి సురేష్, ఆర్.చంద్రశేఖర్, పట్నాన ఈశ్వరరావు, టీడీపీ నాయకులు రౌతు నారాయణరావు, అడ్డూరి కృష్ణ పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న వరహాలనాయుడు

వివక్ష చూపించొద్దు

చీపురుపల్లి రూరల్: దివ్యాంగుల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని అలజంగి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పి.రవికిషోర్ తెలిపారు. గురువారం పాఠశాలలో సహిత క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల పట్ల కొంతమంది వివక్ష చూపించడం విచారకరమని, అందరిలాగే వారు కూడా అత్యంత సామర్థ్యం కలిగిన వారేనన్నారు. వేరుగా చూడడం వల్ల వారు ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందరితో పాటు వారికి తరగతి గదిలో పాఠ్యాంశాల బోధనకు ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందన్నారు. పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తల్లిపాలు పసిపిల్లలకు శ్రేష్ఠం

చింతలపేట (గుర్ల): బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించి, రక్తహీనత లేకుండా చూడాలని నెలిమర్ల ఐసీడీఎస్ పీవో రమాదేవి కార్యకర్తలకు సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం చింతలపేటలో తల్లిపాల సంస్కృతి - సుస్థిర ప్రోత్సాహంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని అవగాహన కల్పించాలని, తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బి.శ్రీదేవి, త్రినాథమ్మ, మల్లేశ్వరి, నాయకుడు పిల్ల అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాం: తల్లిపాలు పసిపిల్లలకు ఎంతో శ్రేష్ఠం అని, మురుపాలు తాగించడంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ చీపురుపల్లి పీవో వై.రాణి తెలిపారు. ఉత్తరావల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవో చిన్నారులకు అన్నప్రసన్నం చేశారు. అనంతరం తల్లిపాలు ఆవశ్యకతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల సత్యన్నారాయణ, అంగన్‌వాడీ కార్యకర్త మాలతి పాల్గొన్నారు.


మెరకముడిదాంలో అన్నప్రాసన చేస్తున్న పీవో

సమాచారం

● 7న యజ్ఞ కార్యక్రమాలు

చీపురుపల్లి: జంద్యాల పౌర్ణమి, రాఖీ పండగ సందర్భంగా చీపురుపల్లి ఆర్య సమాజంలో ఈనెల 7న యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆర్య సమాజం వ్యవస్థాపకుడు కుమరాపు అప్పలనాయుడు తెలిపారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు యజ్ఞ, హోమాలు, జంద్యాలు మార్పిడి నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల వారు 9492024558, 8500780717 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- వైశాఖం
అమోగ్	- శమంతకమణి
వంశీ	- నిన్నున్న కోరి
విష్ణు	- ఫిదా
నటరాజ్	- బాహుబలి - 2

నైపుణ్యాలు మరింత మెరుగుపడాలి

చీపురుపల్లి/రూరల్: విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ఎంఈవో నాయుడు కోరారు. గురువారం ఆయన నాగంపేట పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థుల విద్యా ప్రగతిని పరీక్షించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు మరింత మెరుగుపడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏ తరగతికి చెందిన విద్యార్థులు ఆ తరగతికి తగిన విద్యాస్థాయి కలిగి ఉండేలా, ముఖ్యంగా భాషపై పూర్తి అవగాహన ఉండేలా చూడాలన్నారు. అనంతరం రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఆర్పీ కంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువ హతం

గజపతినగరం రూరల్: మండల కేంద్రంలోని మల్లపు చెరువు కిందనున్న పొలాల్లో గురువారం ఉదయం సుమారు తొమ్మిది అడుగల కొండ చిలువ ట్రాక్టర్ కింద పడి మృతి చెందింది. రైతులు ట్రాక్టరుతో దమ్ముపడుతుండగా పాము చక్రాల కింద పడి మృత్యువాత పడింది. చని పోయిన కొండ చిలువను రైతులు తమ పొలాలకు దూరంగా గోయ్యి తీసి పూడ్చారు.


మృతి చెందిన కొండ చిలువ

తాగునీటి పథకాలకు
రూ. 3.50 కోట్లతో ప్రతిపాదనలు


విలేఖరులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రమణమూర్తి

బొండపల్లి: గిరిజన గ్రామాలలో రక్షిత పథకం ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి రూ.3.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎన్.వి. రమణమూర్తి చెప్పారు. గురువారం తనను కలిసిన స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో ఎన్‌టిఆర్ సుజలధార పథకాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాలలోని గిరిజన గ్రామాలకు శుద్ధ జలాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భూగర్భజలాలు అడుగంటున్న నేపథ్యంలో బోరులు మంజూరు చేయడంలేదన్నారు. ప్రత్నామ్నాయంగా జిల్లాలోని మైదాన ప్రాంతాలలోని గ్రామాల్లోని ప్రజలకు నదుల అనుసంధానం ద్వారా పైప్‌లైన్లు ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. నదుల అనుసంధానానికి రూ.3.690 కోట్లు ఖర్చు కాగలదని చెప్పారు. నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈ కె. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు


వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

బొండపల్లి: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ డి. బాపిరాజు తెలిపారు. గురువారం కనిమెరక గ్రామ సభ నిర్వహించి రైతులనుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పురోణీలపై అధిక సంఖ్యలో వినతులు అందుతున్నాయన్నారు. వీటిని ఆన్‌లైన్ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 20 గ్రామ పురోణీలు, 6 మ్యుటేషన్‌పై వినతులు వచ్చాయి. గొట్లాం గ్రామంలో టీడీ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సదస్సునిర్వహించారు. 18 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ గణపతి రావులతో పాటు వీఆర్వోలు జి. ఎర్రయ్య, ఆదిరావు, నాగరాజు, గోపి, నాగరాజు,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న జగదీష్

పాచిపెంట: స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో గురువారం ఎన్‌టీఆర్ వైద్యసేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో మండలంలో గల పలు గ్రామాలకు చెందిన 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. విశాఖకు చెందిన వైద్యులు జగదీష్, పవన్, సంజయ్ వైద్య తనిఖీలు చేశారు. ఎన్‌టీఆర్ వైద్యసేవ జిల్లా కో ఆర్డినేటర్ సాయిరాం, మేనేజర్ రమేష్‌బాబు, స్థానిక ఆరోగ్యమిత్ర వెంకటరావు ఉన్నారు.

నరకప్రాయం


గోతులతో ఉన్న గింజేరు రహదారి

- అధ్వానంగా గింజేరు, పెంటశ్రీరాంపురం రహదారులు
- పట్టించుకోని పాలకులు

గంట్యాడ: మండంలంలోని గింజేరు, పెంటశ్రీరాంపురం గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అడుగు అడుగునా పెద్ద పెద్ద గోతులతో దర్శనమిస్తున్నాయి. రోజూ వందలాది మంది ఈ రహదారుల నుంచి ప్రయాణం చేస్తుంటారు. వీరు నరక యాతన పడుతున్నారు. తప్పని పరిస్థితిలో ఆయా గ్రామాల ప్రజలు రహదారులను తాత్కాలికంగా మరమ్మతు చేపడుతున్నారు. గింజేరు రహదారి నుంచి పెదమజ్జిపాలెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లడానికి కూడా చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. సుమారు కిలో మీటరు పొడుగునా రహదారి పూర్తిగా గోతులు, రాళ్లు తేలాయి.


సిరిపురంలో రోడ్డు దుస్థితి..

పెంటశ్రీరాపురం రహదారి కూడా పూర్తిగా దెబ్బతింది. గ్రామానికి చెందిన వారు ఇతర గ్రామాలకు రాకపోకలకు వీలులేకుండా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ గ్రామానికి తిరిగే ఆర్టీసీ బస్సు రాహ దారి బాగో లేకపోవడంతో నిలిపివేశారు. విద్యార్థులు రోజూ కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామానికి చెందిన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు.

మరోవైపు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు అధికారులు చెబుతున్న పనులు ప్రారంభించలేదని గ్రామస్థులు చెబుతున్నారు. సిరిపురం గ్రామ రహదారి దెబ్బతినడంతో గ్రామస్థులు పడరాని పాట్లు పడుతున్నారు. అన్ని గ్రామాల్లో చంద్రన్న బాట కింద సీసీ రోడ్లు నిర్మాణం చేసినా ఈ గ్రామంలోని ఒక రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో రహదార్లు మధ్యలో నుంచి మురికి నీరు పారుతుంది,. ఈ సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాలు ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాలి

- జడ్పీ సీఈవో అనిత

దత్తిరాజేరు: మండలంలో 3 వ విడత ఎంపికైన ఓడీఎఫ్ గ్రామాల్లో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో అనిత ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఓడీఎఫ్ గ్రామాలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు లేని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి మంజూరు చేయాలన్నారు. వారిలో చైతన్యం కల్పించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వాటికి సకాలంలో బిల్లులు అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఓడీఎఫ్ గ్రామాల్లో అక్టోబర్ రెండు లోగా లక్ష మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి చేయాలన్నది లక్ష్యమన్నారు. మొదటి రెండు విడతల్లో కొన్నిచోట్ల నాణ్యత లోపం జరిగాయన్నారు. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా జాగ్రత పడాలని ఆమె అన్నారు. జియోట్యాగింగ్ నిష్పక్షపాతంగా చేపట్టాలని సూచించారు. నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఫొటోలు సేకరించాలని చెప్పారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కార్యదర్శి , టెక్నికల్ అసిస్టెంట్, ఎంపీడీవోలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వీరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంతవరకు మరుగుదొడ్లు నిర్మాణాలు చేపట్టని వారి జాబితా తయారుచేసి ఈనెల 20 లోగా టీపీఎన్ వెబ్‌సైట్ లో పొందు పర్చాలని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్.వి. రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి ఎన్. వెంకటరావు, ఎంపీడీవో, తహసీల్దార్ కె.వి.ఆర్. పట్నాయక్, జి. కల్పవల్లి పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో


పాల్గొన్న అధికారులు

స్థలం కోసం విశ్రాంతి ఉద్యోగుల వినతి


ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

పాచిపెంట: భవన నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలంటూ స్థానిక విశ్రాంతి ఉద్యోగులు ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. పాచిపెంటకు చెందిన షేక్ అమీద్, పాంచాలి జగదీష్, రేగులవలస మన్మధరావు, కామరాజులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ సంధ్యారాణి స్పందిస్తూ తహసీల్దార్ ఎంవీకెఎస్ రవికి పోన్ చేసి స్థలం చూపించాలన్నారు.

సాలూరులో 4 సెంటీమీటర్ల వర్షం

సాలూరు:పట్టణం, పరిసర ప్రాంతాల్లో గురువారం 4.4సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బుధవారం రాత్రి 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా ఎండతీవ్రతతో బాగా పెరిగింది. వాతావరణం చల్లబడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక రేషన్‌కార్డులే.. ఆదాయ ధ్రువ పత్రాలు

- విద్యార్థులకు తప్పిన తిప్పలు

బొండపల్లి: పాలనా విధానంలో ప్రభుత్వం సమూల మార్పులను తీసుకువస్తోంది. ధ్రువపత్రాలు జారీలో ప్రక్షాళన చేస్తోంది. ఇందులో భాగంగా రేషన్‌కార్డును ఆదాయ ధ్రువీకరణ పత్రంగా ఖరారు చేసింది. సంక్షేమ పథకాల అర్హత నిర్ధారణ , ఉపకార వేతనాలు, ఇతర రాయితీలు పొందాలన్నా రేషన్ కార్డే ఇకనుంచి కొలమానం. గతంలో ఈ కార్డు పొందేందుకు ప్రజలు అధికారులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురయ్యేది. ఇకపై సులభతరహాలో అందించనుంది. రేషన్‌కార్డునే ఆదాయ ధ్రువపత్రంగా పేర్కొంటూ జీవో 279 ని జారీ చేసింది. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయ ధ్రువీకరణకు మీ సేవ కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది.

కొత్త జీవోతో కొంత వెసులుబాట కలగనుంది. ఇంతవరకు ఆదాయ ధ్రువపత్రం కోసం తొలుత మీ సేవలో దరఖాస్తు చేసి, వీఆర్వో, మండల రెవెన్యూ పరిశీలకులు సంతకాలు.... తర్వాత తహల్దార్ సంతకం అనంతరం మీ సేవ కేంద్రంలో పొందాల్సి ఉండేది. ఈ ప్రక్రియ పూర్తికి మూడు రోజుల సమయం పట్టేది. ఇపుడు ఈ పరిస్థితులకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం రేషన్‌కార్డునే ఆదాయ ధృవపత్రమని మార్చేసింది.

రేషన్ కార్డు సరిపోతుంది..



ఆదాయ ధ్రువీకరణకు ఇకపై రేషన్ కార్డు చాలు. విద్యార్థులు ఉపకార వేతనాలకు.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రుణాలకు రేషన్ కార్డు జతచేస్తేపరిపోతోంది. ఈ కార్డులేకుంటే తమనుంచి ఆదాయ ధ్రృవపత్రం పొందాలి.

- బాపిరాజు, తహసీల్దార్

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

రింగురోడ్డు: జమ్ములోని అశోక్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.పావని, సిబ్బంది గురువారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌తో తట్టు, రుబెల్లా వంటి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. గాలి ద్వారా ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని చెప్పారు. న్యూమోనియా, మెదడువాపు తదితర వ్యాధులకు గురవుతారని చెప్పారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. 200మంది విద్యార్థులకు వైద్యసిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బందిపాల్గొన్నారు.



వ్రతంలో పాల్గొన్న విద్యార్థులు

'పల్లవి'లో వరలక్ష్మీ వ్రతం

రింగురోడ్డు:జిల్లా కేంద్రంలోని పల్లవి విద్యామందిర్ హైస్కూల్‌లో గురువారం వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సప్పా శేఖర్ మాట్లాడుతూ శ్రావణ మాసం లో లక్ష్మీదేవి వ్రతం చేయడం వల్ల సుఖసంతోషాలు, సిరిసంపదలతో తులతూగుతారన్నారు. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.పావని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

● బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్

దాసన్నపేట:దళితులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ అన్నారు. గురువారం దళితులపై దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని చెప్పారు. నేటికీ గ్రామాల్లో అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటిని అరికట్టడంలో ఏ ప్రభుత్వం కూడా ముందుకురావడం లేదని తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులు ఒక్కటి దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో బహుజన పార్టీ ప్రతినిధులు సోములు, పొండ్రంకి వెంకటరమణ, అప్పారావు, గౌరినాయుడు, కృష్ణమ్మ, గంగమ్మ, రవి సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జోరువాన!

● ప్రధాన రహదారుల్లో బురద
● లోతట్టు ప్రాంతాలు జలమయం
● కాలువల్లో పూడికతీతపై యంత్రాంగం ప్రత్యేకదృష్టి



విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో గురువారం కూడా వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వాన పడడంతో పట్టణం తడిసిముద్దయింది. ప్రధాన రహదారులు బురదగా మారగా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. ఫుట్‌పాత్, తోపుడుబళ్ల వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ప్రధాన రోడ్ల విస్తరణలో భాగంగా కాలువ నిర్మాణాల కోసం తవ్విన గోతుల్లో నీరు చేరింది. చిన్న మార్కెట్, పెద్దమార్కెట్‌తో పాటు చేపల మార్కెట్ బురదమయమైంది. బుచ్చెన్నకోనేరు, తదితర లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో అవస్థలకు గురయ్యారు. పట్టణంలోని ప్రధానరోడ్ల విస్తరణకు సంబంధించి వర్షం అడ్డంకిగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలో పనులు నిలిచిపోతున్నాయి. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడం వల్ల పండ్లు, పూలు, చిత్రపటాలు కొనుగోలుకు మార్కెట్‌కు వచ్చిన పట్టణవాసులు బురదతో ఇబ్బందులకు గురయ్యారు.



బురదగా మారిన మార్కెట్ రోడ్డు



ప్రధాన కాలువలో చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

కాలువల్లో పూడికతీత

మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది రంగంలోకి దిగారు. మున్సిపల్ కార్యాలయం మీదుగా వెళ్లే కాలువతో పాటు, గంటస్తంభం నుంచి మున్సిపల్ షాపుల మధ్య నుంచి వచ్చే కాలువల్లో పూడికలు తీసి నీరు దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు బాలకృష్ణ పర్యవేక్షణలో మేస్త్రీలు, సర్దార్‌లు పూడికతీతను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. అలాగే ప్రధాన రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాల్లోనూ కాలువల నుంచి నీరు వెళ్లేలా చూశారు.

తల్లిపాలలోనే రోగ నిరోధక శక్తి

● సీడీపీవో శ్రీదేవి
● సామూహిక సీమంతాలు

విజయనగరం రూరల్:గర్భిణులు ప్రసవమైన పది నిమిషాల్లో బిడ్డకు పాలివ్వాలని, వాటిలో రోగనిరోధక శక్తి ఉంటుందని విజయనగరం ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి అన్నారు. గురువారం పట్టణంలోని వీటీ అగ్రహారం బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు పిల్లలకు పాలు పట్టడం వల్ల ఇద్దరికీ మంచిదన్నారు. కొందరు పాలుపట్టకపోవడం వల్ల రొమ్ముక్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. డబ్బా పాలను ఇవ్వొద్దని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతను అవగాహన కల్పించేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సరస్వతి, పద్మ, తిరుమల, రోహిణి,లలిత, సావిత్రి పాల్గొన్నారు.



వీటీ అగ్రహారం బీసీ కాలనీలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న సీడీపీవో, తదితరులు

15వ వార్డులో...

రింగురోడ్డు:మున్సిపాలిటీలోని 15వ వార్డులోని దాసన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ ప్రసాదుల కనకమహాలక్ష్మి పాల్గొని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన కల్పించాలని కౌన్సిలర్ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, సీఈపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్ మణికేశరి, రాధికా సుభాషిణి పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి

విజయనగరం క్రైం:వీటిఅగ్రహారం పారిశ్రామికవాడలో గురువారం ఎక్సైజ్ సర్కిల్ వన్ ఎస్ఐ మన్మధరావు, సిబ్బందితో కలిసి బెల్టుషాపుపై దాడి చేశారు. 9మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిర్వాహకుడు రొంగలి నారాయణరావును అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఎస్ఐ పి.రాజగోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మన్మధరావు మాట్లాడుతూ సర్కిల్ రిధిలో ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేసిన లైసెన్స్‌డ్ మద్యం షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నారాయణరావుపై కేసు నమోదు చేశామన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఏజెంట్ భైరవ
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

రైల్వేస్టేషన్‌లో కార్డెన్‌సెర్చ్

● విస్తృతంగా తనిఖీలు చేసిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది
● నిఘా మరింత పటిష్టం: సీఐ దాశరథి



విజయనగరం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

విజయనగరం క్రైం: విజయనగరం రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు ఆదేశాల మేరకు సీఐ దాశరథి, ఎస్ఐ చెల్లూరి శ్రీనివాసరావులు సిబ్బంది, డాగ్‌స్క్వాడ్‌తో ప్లాట్‌ఫారాలు, పార్శిల్ కార్యాలయాలు, వెయిటింగ్ హాల్, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఒకవక్క మావోయిస్టుల వారోత్సవాలు, మరోపక్క వివిధ ప్రాంతాలకు నిషేధిత మత్తుపదార్థాల రవాణా అవుతున్న దృష్ట్యా పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ దాశరథి మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో నిఘా పటిష్టం చేస్తున్నామని తెలిపారు. రైళ్లలోనూ ప్రత్యేక సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, మత్తు పదార్థాలను రవాణా చేసినా తక్షణమే 94906 17089 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

8న గ్యాస్ ఏజెన్సీలో అక్రమాలపై విచారణ

కొత్తవలస: కొత్తవలసలోనున్న ప్రియదర్శిని గ్యాస్ ఏజెన్సీపై వస్తున్న ఆరోపణలపై ఈ నెల 8న బహిరంగ విచారణ జరగనుందని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. 'దీపం' కనెక్షన్లు మంజూరు విషయంలో ఏజెన్సీ యజమాని అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఇటీవల జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులు ఆరోపణలు చేయడమే కాకుండా తమ కార్యాలయానికి పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిపై ఈనెల 8వ తేదీ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహిస్తున్నామన్నారు. బాధితులు బహిరంగ విచారణకు హాజరై తమ సమస్యలను తెలియచేయాలని ఆయన సూచించారు.

రైతు సదస్సులు వినియోగించుకోండి

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

లక్కవరపుకోట : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ను ప్రతి రైతు ఖచ్చితంగా వినియోగించుకోవాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం మండలంలోని మార్లాపల్లి గ్రామంలో తహసీల్దార్ జె.రాములమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతుల చెంతకే రెవెన్యూశాఖ వస్తుందని ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో వున్న అంగన్‌వాడీల్లో గర్భిణులకు సాముహిక సీమంతాలను నిర్వహించా రు. కార్యక్రమంలో జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ గొగాడ సత్యం, ఎంపీటీసీ అమ్మతల్లి నాయ డు తదితరులు వున్నారు.

కొత్తవలస/రూరల్: గ్రామాల్లో ఏళ్ళ తరబడి నెలకొన్న రైతుల భూసమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం ఆర్డీవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. గురువారం తుమ్మికాపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూసమస్యలను గ్రామస్థాయిలోనే విచారణ జరిపి పరిష్కారమార్గం చూపడమే ఈకార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోని భూసమస్యలను పరిష్కరించాలనే ధ్యేయంతో పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, సర్వేయర్ గాంధీ, ఆర్ఐ తిరుపతిరావు, గ్రామపెద్దలు పిల్లా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.


మార్లాపల్లి రైతుసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోళ్ల


తుమ్మికాపల్లిలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసమూర్తి

వేపాడ : మండలంలోని నీలకంఠరాజపురం, ఎం. సింగవరం గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవిన్యూశాఖకు 22 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వి.పద్మావతి తెలిపారు. దరఖాస్తులు అందించే రైతులకు రసీదులు అందజేయడంతో పాటు వినతులను ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ సూర్యప్రకాశరావు, వీఆర్వోలతో పాటు మండల మాజీ ఎంపీపీ వేచలపు వెంకటచినరామునాయుడు, గ్రామ పెద్ద పెదనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జామి: రైతులు భూసమస్యలను తీర్చడానికే ప్రభుత్వం రైతు సేవలో రెవిన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తహసీల్దార్ ఆనందరావు అన్నారు. గురువారం మండలంలోని ఎం.కొత్తవలసలో రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ రైతులు వద్ద నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

6న రక్తదాన శిబిరం

కొత్తవలస: స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈనెల 6న కొత్తవలస తహసీల్దార్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూడా హాజరవుతారన్నారు. జిల్లా ఆసుపత్రిలోను, రెడ్‌క్రాస్‌కు చెందిన బ్లడ్ బ్యాంక్‌లోను రక్త నిల్వలు తక్కువ స్థాయిలో ఉన్నందున ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

వేతనదారులకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి


గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీవో

శృంగవరపుకోట రూరల్ : ఉపాధిహామీ వేతనదారులంతా తమ ఆధార్‌కార్డును నమోదు చేయించుకోవాలని మండల ఉపాధిహామీ ఏపీవో బొత్స చినప్పయ్య సూచించారు. గురువారం ఆధార్ సీడింగ్‌పై కృష్ణపురం, వేములాపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృష్ణాపురం సర్పంచ్ గేదెల కోటమ్మ, వేములాపల్లి సర్పంచ్ లగుడు శ్రీనివాసరావు, క్షేత్రసహాయకుడు ఈశ్వరరావు, తదితరులు వున్నారు

ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారులకు శ్రీరామరక్ష

శృంగవరపుకోట రూరల్ : ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారులకు శ్రీరామరక్ష అని ధర్మవరం ఉన్నతపాఠశాల హెచ్ఎం లక్ష్మి అన్నారు. గురువారం పాఠశాలలోని 90శాతం మంది విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌ను కొట్టాం పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పెనగంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేశారు. మండలంలోని పోతనాపల్లి హోలీస్పిరిట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జాస్సిన్ ఆధ్వర్యంలో, ఎం.ఎస్.పురం పాఠశాలతో పాటు పలు అంగన్‌వాడీల్లో ఈ టీకాలను చిన్నారులకు కొట్టాం పీహెచ్‌సీ సిబ్బంది వేశారు.

దెందేరు(కొత్తవలస రూరల్): మండలంలోని వియ్యంపేట, కొత్తవలస పీచ్‌సీల పరిధిలోగల దెందేరు, వియ్యంపేట జడ్పీ హైస్కూల్, తుమ్మికాపల్లి, నిమ్మలపాలెం, అప్పన్నపాలెం ప్రాథమిక పాఠశాలల్లోని 663మంది విద్యార్థులకు గురువారం తట్టు, రుబెల్లా వ్యాధినిరోధక టీకాలను వైద్యసిబ్బంది వేశారు. వైద్యాధికారులు ఏ.వెంకటేశ్వరరావు, గార్గీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్‌సిహెచ్.సత్యన్నారాయణ, పద్మావతి, రాధాకృష్ణ, వైద్యసిబ్బంది జెవి.ప్రసాద్, ఎల్.సత్యారావు, ప్రసాద్, మనోరమ, శేషుకుమారి, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బజార్లను సద్వినియోగపర్చుకోండి

● ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

లక్కవరపుకోట : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతుబజార్లను రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. తన నివాసంలో ఆమె విలేఖర్లతో గురువారం మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ రైతులు రైతు బజార్ కోసం కన్న కలలను టీడీపీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. రూ. 45 లక్షలతో ఏర్పాటు చేసిన ఈ భవనంలో వందమంది అమ్మకాలు సాగించవచ్చన్నారు. ఇప్పటి వరకు 20మంది రైతులకు శాశ్వత కార్డులు అందజేశామని, మిగిలిన రైతులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కేడీఏ రాంప్రసాద్, జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మారోతు రామరావు, పైడితల్లినాయుడు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

శృంగవరపుకోట : మండలంలోని విద్యుత్ నిర్వహణ పనులు నిమిత్తం శనివారం అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ సురేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు శృంగవరపుకోట, ధర్మవరం, పోతనాపల్లి, మామిడిపల్లి, రేవళ్లపాలెం, చామలాపల్లి, సీతారాంపురం, మదుపాడ, వేములాపల్లి, సీతంపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా వుండదని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

కొత్తవలస: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ ప్రవేశపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు. గురువారం కొత్తవలసలో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక ఆర్‌కే ప్లాజాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీతో కలిసి పనిచేస్తూ బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే కొత్తవలసలో ఏర్పాటు చేయనున్న గిరిజన యూనివర్సిటీకి శంకుస్థాపన పనులు ఉంటాయన్నారు. విశాఖకు రైల్వేజోన్ కూడా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి ఏకీకృత సర్వీసు రూల్స్‌ను సాధించ డంలో విజయం సాధించామన్నారు. రానున్న రోజులలో ఒకేపార్టీ, ఒకేజాతి, ఒకే దేశం ఉంటుందన్నారు. ఉపరాష్ట్రపతిగా వెళుతున్న వెంకయ్యనాయుడు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు లెంకరామన్నపాత్రుడు, జాతీయకౌన్సిల్ సభ్యుడు వేలమూరి సుబ్రహ్మణ్య శర్మ, ముర్యారి సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

సర్పంచ్‌కు విలువలేదా..!

శృంగవరపుకోట రూరల్ : ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తనను ఒక సర్పంచ్‌గా గుర్తించకపోవడం తగదని ధర్మవరం సర్పంచ్ గొర్లె దేముడు వాపోయారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తాను ఎస్సీకులం సర్పంచ్‌నైనప్పటికీ తనకు విలువ ఇవ్వకపోవడం బాధగా ఉందన్నారు. గతంలో గ్రామంలో వున్న ప్రభుత్వ ఉన్నతపాఠశాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హెచ్ఎం పిలువలేదని, అదేవిధంగా గురువారం ప్రారంభించిన ఎంఆర్ వ్యాక్సిన్ టీకా పంపిణీకి వైద్య సిబ్బంది తనను ముందురోజు ఆహ్వానించారని, కానీ పిలవకుండానే ప్రారంభించి అగౌరవపరిచారని వాపోయారు.

నేడు చామంతి పూలు పంపిణీ

కొత్తవలస: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండలంలోని నిమ్మలపాలెం పంచాయతీ రాయపురాజుపేటలో నున్న కన్నాన ర్సరీలో శుక్రవారం ఉదయం మహిళలకు చామంతి పూలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు కన్నానర్సరీ అధినేత కన్నబాబు తెలిపారు. గురువారం ఆయన కొత్తవలసలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పూలను ఉచితంగా పంపిణీ చేస్తామని కొత్తవలస-శృంగవరపుకోట రహదారిలోని తమ నర్సరీకి వచ్చి పూలను తీసుకువెళ్లవచ్చునన్నారు.

తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయండి : ఎంపీపీ

శృంగవరపుకోట : తల్లిపాల ఆవశ్యకతను గర్భిణులకు, బాలింతలకు తెలియజేయాలని ఎంపీపీ రెడ్డి వెంకన్న అన్నారు. గురువారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయంలో స్త్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా స్త్రీశిశుసంక్షేమశాఖ అందించిన బహుమతులను బాలింతలకు అందించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు జరిపారు. శృంగవరపుకోట ప్రాజెక్ట్ పరిధిలోని ఎస్.కోట, జామి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శాంతకుమారి, జడ్పీటీసీ సుకూరు రామలక్ష్మి, ఎంపీటీసీ గన్ను బంగారమ్మ, తలారీ సర్పంచ్ రెడ్డి భవానీ, ఐసీడీఎస్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

జామి: మండలం అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పద్మజ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు వస్తున్న రోగుల సంఖ్యను, నిల్వ ఉన్న మందుల వివరాలను వైద్యాధికారి వెంకటరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎంఆర్ టీకా కేంద్రాలకు వెళ్ళి పరిశీలించారు.

కరుణించిన వరుణుడు

శృంగవరపుకోట రూరల్ : గత కొద్దిరోజులుగా ఎండలు వేసవిని తలపిస్తూ వరి నారును చంపేస్తున్నాయని బాధపడిన రైతన్నను వరుణుడు కొద్దికొద్దిగా కరుణిస్తున్నాడు. గురువారం మండలంలోని బొడ్డవర, ముషిడిపల్లి, తాటిపూడి తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో అన్నదాత హర్షం వ్యక్తం చేస్తున్నాడు. మరి కొద్దిరోజులపాటు వర్షం కురిస్తే వ్యవసాయంకు ఎంతో మేలు కలుగుతుందని అంటున్నారు.


బొడ్డవరలో కురుస్తున్న వర్షం

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస-----------గౌతమ్‌నంద
శ్రీవెంకటేశ్వర -----------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ---------------------ఫిదా
శ్రీరాజా---------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ-------------వాసుకి

జామి

జ్యోతి----------------గౌతమ్‌నంద